# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



2లో...

కరీంనగర్ వార్త

సోమవారం 23, జనవరి 2023 | 16 పేజీలు

# పాలకు ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చిన్నారులకు, గర్భిణీలకు సమయానికి పౌష్టికాహారం అందించాలని పదే పదే తెలుపుతున్నా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారం అందించేందుకు భారత ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వాటాల ప్రకారం జీతం చెల్లిస్తున్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పాల సరఫరా నిలిచి పోయింది. మిగిలిన వస్తువులు సరఫరా చేస్తున్నప్పటికీ పాల సరఫరా నిలిచి పోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యం దెబ్బతింటుందని పలువురు పేర్కొంటున్నారు.

- అంగన్వాడీ కేంద్రాలకు చిన్న సైజు గుడ్లు సరఫరా
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం - అధికారుల అలసత్వం
- అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు పౌష్టికాహారానికై ఇబ్బందులు పడుతున్న వైనం




2 లో..

# సేవా గుణాన్ని మరిచిన పెట్రోల్ బంక్ యజమానులు



- పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కరువు
- కంపెనీలు ఇచ్చే మెయింటెనెన్స్ చార్జీలు పక్కదారి
- తాగునీటి సౌకర్యం కల్పించని నిర్వాహకులు
- రెస్ట్ రూమ్‌కు తాళాలు
- ఫ్రీ ఎయిర్‌కు మంగళం
- పట్టించుకోని అధికారుల తనిఖీలు నిల్
- వాహనదారులకు తప్పని తిప్పలు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వాహకులు ప్రజలకు ఉచితంగా అందించే వాటిని మరిచిపోయారు. డీజిల్ పెట్రోల్ వినియోగదారులకు తాగునీరు, ఉచితంగా గాలి టైర్లలో నింపాలి. వాటి వసతులు కల్పించే నిర్వాహకులు గాలికి వదిలేసారు. అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్స కిట్టుతో పాటు వాహనదారులు ఫోను చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు కూడా చేయాలి. కానీ జిల్లాలో ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పూర్తి స్థాయిలో సేవలు వినియోగదారులకు అందడం లేదు.



2 లో..

# బాష్యం విజయ సారథి సేవలు మరువలేనివి

2లో...

రాష్ట్ర బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ప్రభాతవార్త :** బాష్యం విజయ సారథి సేవలు మరువలేనివని రాష్ట్ర బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని యజ్ఞ వరాహస్వామి దేవస్థానంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత భాష్యం విజయ సారథి సంస్మరణ సభ నిర్వహించారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో మలుపు తిరిగిన చెల్లింపులు

- 45 నుంచి 60శాతంకు పెంపు?
- అంతర్గతంగా సంప్రదింపులు
- సూచన ప్రాయంగా అంగీకారం
- పైసా తగ్గకుండా ఇవ్వాలని పలువురి డిమాండ్



16 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితులకు డబ్బులు వాపస్ చెల్లించడంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొంత శాతం పెరిగేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# సేవా గుణాన్ని మరిచిన పెట్రోల్ బంక్ యజమానులు

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ, ప్రజల్లో చైతన్య లేమి వెరసి పెట్రోల్ బంకుల యజమానులు కనీస వసతులకు బంక్ కొట్టారు. డీజిల్ పెట్రోల్ పరిమాణాన్ని ప్రజలు తెలుసుకునేందుకు బంకులలో ఏర్పాటు చేయాల్సిన ఐదు లీటర్ల కొలత పాత్ర మరియు నాణ్యతను గుర్తించేందుకు లిట్మాస్ పేపర్లు దాదాపు ఎక్కడా కనిపించడం లేదు.

**కొన్ని బంకుల్లో భద్రత గాలికే...:** ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు పెట్రోల్ బంకుల్లో మట్టి నిపిన బకెట్లు, మంటలను ఆర్పేందుకు కార్బన్ డైయాక్సైడ్ నింపిన సిలిండర్లు తప్పనిసరిగా పెట్రోల్ బంకుల్లో ఉండాలి. పలుచోట్ల అవి కూడా కనిపించని పరిస్థితులు ఉన్నాయి. కొన్ని బంకుల్లో ఉన్నప్పటికీ అవి ఉత్సవ విగ్రహాలుగానే ఉన్నాయి. నెలలు కాలంగా వినియోగంలో లేకపోవడంతో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పనిచేస్తాయా, లేవా అనేది ప్రశ్నార్థకంగా మారింది. బంకులపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాధికారులు ఇప్పటివరకు ఒక్కదానిపైన చర్యలు తీసుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు 68 పెట్రోల్, డీజిల్ బంకులు ఉన్నాయి. చాలాచోట్ల కనీస సౌకర్యాలు కరువయ్యాయి. అన్నిచోట్ల పేరుకు మాత్రమే ఎయిర్ ఫిల్ మిషన్లు ఏర్పాటు చేసి నిర్వాహకులు చేతులు దులుపుకుంటున్నారు. కార్మికులు లేకపోవడంతో వాటి ద్వారా వాహన టైర్లలో గాలి నింపే అవకాశం లేకుండా పోయింది. దీంతో ప్రైవేటు సెంటర్లలో వాహనాల్లో గాలి పెట్టించుకునేందుకు ఒక్కో టైర్‌కు రూ.10 చొప్పున వినియోగదారులు చెల్లించాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు.

**యజమానుల జేబులోకే చార్జీలు...:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా హెచ్.పి. ఇండియన్, భారత్ ఎస్ఆర్ వంటి వివిధ రకాల కంపెనీలకు చెందిన 68 పెట్రోల్ బంకులు ఉన్నాయి. పెట్రోల్ బంక్ నిర్మించేప్పుడు ఒప్పంద సమయంలోనే ఆయా బంకుల్లో వినియోగదారుల కోసం ఖచ్చితంగా మౌళిక వసతులు కల్పించాలని, స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. వినియోగదారులకు కనీస వసతులు కల్పనకు సంబంధించి లీటర్‌కు 0.6 పైసలు చొప్పున వాహనదారుల నుంచే వసూలు చేస్తారు. ఈ మేరకు ఇంధన కంపెనీలు ఆయా బంకులకు నిర్వహణ చార్జీలు చెల్లిస్తుంది. ఒక్క పెట్రోల్ బంకులో పెట్రోల్ డీజిల్ కలిపి రోజుకు సుమారు 6000 నుంచి 10000 లీటర్లు విక్రయాలు జరుగుతాయి. ప్రధాన రహదారిలో ఉన్న బంకుల్లో ఈ అమ్మకాలు ఇంకా ఎక్కువగా ఉంటాయి. దీని ప్రకారం ఒక్కో బంకుకు నెలకు కనీసం 12 వేల నుంచి 16 వేల వరకు నిర్వహణ చార్జీలను చెల్లిస్తున్నట్లు అధికారుల అంచనా... అయినా పెట్రోల్ బంక్ నిర్వాహకులు కనీస వసతులు కల్పించకుండా ఈ చార్జీలను పక్కదారి పట్టిస్తున్నారు.



**షోకేస్ లా గాలి యంత్రాలు...:** సిరిసిల్ల పట్టణంలో ఏ ఒక్క బంకులోను కనీస వసతులు లేవు. కనీసం నీటి వసతి కూడా లేదు. గాలి యంత్రాలను షోకేస్‌లా పెట్టారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఒక బంకులో గాలి నింపే యంత్రం ఉన్న పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. కొన్ని బంకుల్లో పనిచేస్తున్న గాలి నింపడానికి సిబ్బంది వుంటలేదు. ప్రైవేట్‌లో డబ్బులు ఇచ్చి గాలి నింపుకోవాల్సి వస్తుంది. అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలి.

**నిబంధనలు తప్పనిసరి...:** జిల్లాలోని పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి. ఒప్పందం మేరకు వినియోగదారులకు త్రాగునీరు, వాహనాల్లో గాలి యంత్రాలు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలి. త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి...

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయాన్నే పవిత్ర పుష్కరిణిలో స్నానమాచరించి క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

# బాష్యం విజయ సారథి సేవలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి...



ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భాష్యం ఎప్పుడు కలిసిన దేశం కోసం ధర్మం గురించే ఎక్కువగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. భాష్యం విజయ సారథి గౌరవార్థం ఎస్ఆర్ఆర్ కళాశాలలో నిర్మించే అమృత వర్షిణి పేరును భాష్యం విజయ సారథి కళా వేదికగా పేరు మార్పు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ కళా వేదిక ముందు భాష్యం కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. భాష్యం ఉన్నటువంటి వరాహస్వామి దేవస్థాన మార్గాన్ని భాష్యం విజయ సారథి మార్గంగా పెట్టుకుందామని అన్నారు. సంస్కృతంలో పద్మశ్రీ అందుకొని గొప్ప స్థాయిలో మన జిల్లాకు కీర్తి ప్రతిష్టలను అందించిన భాష్యం ఆలోచనలు, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించడానికి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

# పాలకు ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి...

కాగా జగిత్యాల జిల్లాలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం, పాలు, గుడ్లు అందించేందుకు నాలుగు ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. కాగా జగిత్యాల ప్రాజెక్టులో 304 మల్యాల ప్రాజెక్టులో 227 మెటుపల్లి ప్రాజెక్టులో 312 ధర్మపురి ప్రాజెక్టులో 222 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా మొత్తం 1065 అంగన్వాడీ కేంద్రాలు జగిత్యాల జిల్లాలో ఉన్నాయి. కాగా హైదరాబాద్ నుండి కార్గో బస్సులో రెండు నెలకొకసారి ఆయిల్ కుర్కురేలు బాలామృతం పప్పు, పాలు ఇతర ఆహార పదార్థాలు రెండు నెలలకు ఒకసారి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతుండగా గుడ్లు మాత్రం అంగన్వాడీ కేంద్రాలను ఆటోల ద్వారా కాంట్రాక్ట్‌లో పేర్కొన్న నిబంధనలు పాటించకుండా చిన్న సైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. గర్భిణీలు చిన్నారుల హాజరు పట్టిక కేంద్రాల నుండి ఇండెంట్ పంపించగా కొన్ని కేంద్రాలలో తక్కువ పౌష్టికాహారం రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. పాలు ఎక్కువ ఆలస్యంగా రావడంతో పిల్లలు, గర్భిణీలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో 35634 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 149 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఎంతో సమర్థవంతంగా కేంద్రాలను నిర్వహించాల్సి ఉంటుంది. రెండు మాసాలుగా పాల సరఫరా గర్భిణీలు, బాలింతలకు అందడం లేదు. భారత దేశంలో 1975 లో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను ఈ కేంద్రాల్లో చేర్పించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఉదయం స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, తిరిగి సాయంత్రం స్నాక్స్ చిన్నారులకు అందజేస్తారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు నెలకు ఒక బాలామృతం ప్యాకెట్‌ను పంపిణీ చేస్తారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులకు నెలకు 16 గుడ్లను ఇళ్లకు పంపిస్తారు. గర్భిణీలకు నెలలో 25 రోజులు గుడ్లు పంపిణీ చేస్తారు. ఆదివారం మినహాయిస్తే మిగిలిన రోజులు గుడ్లు అందజేస్తారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి, తిరిగి ఇంటికి పంపేందుకు అంగన్వాడీ టీచర్లతో పాటు ఆయాలను కూడా నియమించారు. ఒక్కొక్క అంగన్వాడీ టీచర్‌కు నెలకు రూ.13 వేలు వేతనం చెల్లిస్తుంది. ఆయాకు రూ.7800 వేతనం చెల్లిస్తారు. గర్భిణీలు, బాలింతలకు రోజు 200 మి.లీ పాలు పంపిణీ చేస్తారు. 2022 డిసెంబర్‌లో పూర్తిగా పాల సరఫరా నిలిచిపోయింది. ఈ ఏడాది జనవరిలో కూడా ఇంత వరకు పాలు సరఫరా చేయలేదు. ప్రస్తుతం గుడ్లు, స్నాక్స్, పప్పు, మురుకులు తదితర ఆహార పదార్థాలను పంపిణీ చేస్తూ అంగన్వాడీ టీచర్లు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. పాలు సరఫరా చేసే కాంట్రాక్టు ముగిసిన నేపథ్యంలో పాల సరఫరా నిలిచిపోయిందని ఐసిడిఎస్ అధికారులు అంటున్నారు. కొత్త టెండర్ ఖరారు అయితే తప్పా పాలు సరఫరా జరిగే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గర్భిణీలు, చిన్నారుల తల్లిదండ్రులు, ఐసిడిఎస్ అధికారులపై పాల సరఫరా విషయమై నిత్యం ప్రశ్నిస్తున్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువస్తున్నారు. అయినప్పటికీ కూడా ఇంత వరకు కొత్త టెండర్ ఖరారు కాకపోవడంతో పాల సరఫరాలో జాప్యం జరుగుతుంది. పాలలో ఎక్కువగా పోషక విలువలు ఉన్నందున సత్వర సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా అధికారులు కూడా పాల సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు పక్కా భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల పాఠశాలల ఆవరణల్లోనే కేంద్రాలు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కా భవనాలు లేకపోవడంతో కేంద్రాలకు సరఫరా చేసే సామాగ్రిని భద్రపరచాలంటే కేంద్రాల నిర్వాహకులకు ఇబ్బంది కలుగుతుంది. పక్కా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

**ఇప్పుడు పాల సరఫరా సక్రమంగా అవుతున్నాయి.**

**చిన్నగుడ్లు సరఫరా చేస్తే టీచర్స్‌కు, కాంట్రాక్టర్‌కు మెమో ఇస్తాము**

**బోనగిరి సురేష్, జిల్లా సంక్షేమ అధికారి**



గతంలో అంగన్వాడీ కేంద్రాలకు గర్భిణీలకు, చిన్నారులకు పాల సరఫరా ఆలస్యంగా జరిగిన విషయం వాస్తవమేనని, ఇప్పుడు పాల సరఫరా సక్రమంగా జరుగుతున్నాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు గతంలో చిన్నగుడ్లు సరఫరా చేసేవారని, ఇప్పుడు అలా జరగడం లేదని, ఇప్పుడు అలా జరిగినట్లు మా దృష్టికి వస్తే అంగన్వాడీ టీచర్లకు, కాంట్రాక్టర్లకు మెమోలు ఇస్తామన్నారు. ప్రతి కేంద్రంలో టీచర్స్ ఇండెంట్ ఇచ్చిన ప్రకారమే పౌష్టికాహారం సరఫరా అవుతుందని, ఇండెంట్ తప్పుగా ఇస్తే పౌష్టికాహారంలో సరఫరాలో తక్కువగా వస్తుందని, ప్రతి అంగన్వాడీ టీచర్ అంగన్వాడీ టీచర్ ఇండెంట్ సరిగ్గా పంపించాలని తెలిపారు.

# గ్రూప్ 2 ఉచిత శిక్షణకు దరఖాస్తు ఈ నెల 25 వరకు పొడగింపు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రూప్ 2 ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడగించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం, బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్ 2 ఉచిత శిక్షణ దరఖాస్తు గడువును ఈ నెల 25 వరకు పొడగించినట్లు తెలిపారు. జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 25 సాయంత్రం 5గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, గ్రూప్ 2 ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ చేసుకోవడానికి కూడా అవకాశం కల్పించామని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు వెయ్యి రూపాయల స్కాలర్ షిప్, ఉచిత శిక్షణ మెటీరియల్ ఇవ్వబడుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం ఫోన్ నెంబర్ 8078226868కు సంప్రదించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# గొంతెమ్మగుట్ట వద్ద కళ్యాణం

**కాటారం, జనవరి 22, ప్రభాతవార్త**

కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మగుట్ట వద్ద లక్ష్మీదేవర శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మీ శ్రీ కృష్ణుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్, నాయకులు గద్దం చంద్రయ్య, గడవేని దేవేందర్, జక్కుల రాజయ్య, అజయ్, అయిలయ్య, లింగయ్య, రాజేందర్, రాజబాబు, అర్జయ్య, సమ్మయ్య, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గొంతెమ్మ గుట్ట జాతరను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గొంతెమ్మ గుట్టను ఎకో టూరిజంగా మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**జాతరకు హాజరైన పుట్టమదు**

కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట జాతరకు జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కురాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో భక్తుల కోలాహలం

**ఐనవోలు, జనవరి 22, ప్రభాతవార్త**

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగిన మకర సంక్రాంతి పండుగ జాతర ఉత్సవాలు ముగియగా వారాంతపు జాతరలో భాగంగా మొదటి ఆదివారం భక్తులు వివిధ జిల్లాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. శనివారం సాయంత్రం నుండి భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో విడిది చేయడంతో జాతర ఆవరణమంతా భక్తులతో పోటెత్తింది. ఉదయం వేకువజామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కల్యాణం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి అమ్మవార్లకు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రిని ముట్టజెప్పారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులనుస్మరించారు. రథసేవలో ఉత్సవ విగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.

# జీవో 317 బాధిత ఉపాధ్యాయుల అక్రమ అరెస్టు శోచనీయం

**- బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ**

చందుర్తి, ప్రభాతవార్త :

317 జీవో పేరుతో ఇతర జిల్లాలకు స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరూ రాబోయే బదిలీలలో తమకు ప్రాధాన్యం ఇచ్చి స్థానిక జిల్లాలకు వెళ్లేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, హైదరాబాద్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రయత్నించిన ఉపాధ్యాయులను ముందస్తుగానే అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులకు రాబోయే బదిలీల్లో ప్రాధా న్యం కల్పించి వారు కోరుకున్న స్థానిక జిల్లాల్లోని ఖాళీల ఆధా రంగా బదిలీకి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిన్న 317 జీవో బాధిత ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని, భార్య భర్తలు ఒకే జిల్లాలో పనిచేసే విధంగా అంతర్ జిల్లా బదిలీలను 13 జిల్లాల ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని కోరుతూ తలపెట్టిన నిరసన దీక్ష సందర్భంగా 317 జీవో బాధిత ఉపాధ్యాయుల అరెస్టులు అక్రమం, శోచనీయమన్నారు. స్పౌజు ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆందోళన చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన చేసిన "మీరు టీచర్లా- రౌడీలా" అనే వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నామని, ధర్నాకు వచ్చే ప్రతి ఉపాధ్యా యులకు కూడా తప్పకుండా సెలవు పెట్టి వస్తారని అది తెలిసి కూడా ఆమె ఆగ్రహం వ్యక్తం చేయడం శోచనీయమన్నారు. అక్కడి ఉపాధ్యాయుల వివరాలు కనుక్కోమని డివోల ద్వారా తనిఖీ చేయించడం ఆమె నిరంకుశత్వానికి నిదర్శనమని, సాటి ఉద్యోగులకు సహాయం చేయడం పోయి వ్యతిరేకంగా మాట్లాడడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



## ఈ నెల 31న ఆర్జీ I జిఎం కార్యాలయంను ముట్టడిస్తాం

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేత మడ్డి ఎల్లాగౌడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఆర్జీ 1 జిఎం కార్యాలయంను ముట్టడిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని అడిగితే 120 కోట్ల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం అనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సొంత ఖర్చుతో శుద్ధి చేసిన నీటిని కార్మిక కుటుంబాలకు అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సిఎస్ఆర్ కింద ఇచ్చే నిధులను నిలిపివేసి కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, గౌతం గోవర్ధన్, ఎస్.వెంకట్ రెడ్డి, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, జి.ప్రభుదాస్, డి.సాయన్న, కత్తుల మల్లేష్, చక్రపాణి, పెద్దెల్లి శంకర్, మాటూరి యాదయ్య, దాసరి రామస్వామి, పడాల కనకరాజు, బూడిద మల్లేష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## అలలెత్తిన కలల ప్రపంచం పుస్తకావిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మలేసియా తెలుగు సంఘం దర్శనం ఆద్యాత్మిక మాస పత్రిక సంయుక్తగా నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మలేసియా తెలుగు సంఘం గౌరవ సలహాదారు డాక్టర్ అచ్చయ్యరావు ఆరైవ వసంతాల జీవన గమనంపై ప్రచురించిన అలలెత్తిన కలల ప్రపంచం పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు డాక్టర్ కె వి రమణాచారి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య టి. కిషన్‌రావు, డాక్టర్ ఎస్. చెల్లప్ప పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రామగుండం మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్‌కు దోహద పడేందుకు మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన జన్నం కళావతి (65) అనే వృద్ధురాలి పార్థివ దేహాన్ని ఆదివారం సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రామగుండం మెడికల్ కాలేజీకి అప్పగించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీకి చెందిన కళావతి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఐదేళ్ల క్రితం చెన్నూరులో సదాశయ ఫౌండేషన్ నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించగా, సమాజ హితం కోసం స్పందించిన కళావతి తన మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అప్పుడే అంగీకారం తెలిపారు. కళావతి నిర్ణయాన్ని అభినందిస్తూ డోనర్ కార్డును కూడా అందజేశారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం క్షీణించి మృతి చెందగా, ఆమెకు భర్తలు, పిల్లలు లేకపోవడంతో ఆమె కోరిక మేరకు పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించడానికి ఆమె సోదరులు ముందుకు వచ్చారు. దీంతో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్, ప్రతినిధి బేణిగోపాల్ త్రివేది, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, కెఎస్.వాసు, టెక్నిషియన్ ఆరిఫ్ స్పందించి నేరుగా చెన్నూరు వెళ్లి, అంబులెన్స్‌లో పార్థివ దేహాన్ని తీసుకు వచ్చి రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ సమక్షంలో అప్పగించారు. కార్యక్రమంలో రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అప్పారావు, మెడికల్ కాలేజీ అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బోరు మోటారుకు భూమిపూజ

రుద్రంగి, ప్రభాతవార్త :



జడ్పీ నిధులతో వెన్నెల సంక్షేమ సంఘం భవనంలో నూతన బోరు మోటారు ఏర్పాటుకు జడ్పీటీసీ గట్ల మీనయ్య ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బోరు మోటార్‌కు లక్షా యాభై వేల జడ్పీ నిధులు రావడం జరిగిందని, నిధుల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆకుల గంగారాంను రుద్రంగి గంగపుత్ర సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ జమీలా బేగం, నాయకులు గంగం మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన మంథని ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా తండ్రి దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం రాత్రి తిలక్‌నగర్‌లోని ఆయన స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై ముస్తాఫా తండ్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు దొంతుల లింగం, నగునూరి రాజు, గట్ల రమేష్, దూళికట్ట సతీష్ తదితరులున్నారు.

## మనస్థాపం చెంది కొడుకు ఉరి వేసి తాను ఉరివేసుకున్న తండ్రి

**-ప్రాణాలతో బయటపడ్డ కొడుకు హేమంత్**

**-మృతి చెందిన తండ్రి సోమయ్య**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో కొడుకుకు ఉరి వేసి త ండ్రి ఆత్మ హత్యకు పాల్పడగా ప్రాణపాయం నుండి కొడుకు బయటపడగా తండ్రి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాళ్లోకి వెళితే...మండల కే ం ద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన సూర సోమయ్య(30)కి ఏడు సం.ల క్రితం కోరుట్ల పట్టణానికి చెందిన కవితతో వివాహం జరగగా ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు సంతానం. కాగా గత కొన్ని నెలలగా భార్య భర్తలకు చిన్న చిన్న గొడవలు జరగడంతో భార్య కవిత తన ఇద్దరు కూతుళ్ళను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన సోమయ్య ఇంట్లో ఉన్న దులానికి తన కొడుకు హేమంత్‌కు ఉరి వేసి తాను వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇట్టి విషయాన్ని గమనించిన సోమయ్య తల్లి వెంటనే కాపాడాటానికి ప్రయత్నించగా మనుమడు హేమంత్ ప్రాణాలతో బయట పడగా కొడుకు సోమయ్య మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఆలయం పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలు ఈనెల 22 నుండి 24 వరకు జరుగుతుండగా ఆదివారం మొదటి రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

**అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం**
**తీరు మారుకుంటే ప్రభావిత గ్రామాల నుంచి పోరాటం తప్పదు దేవక్క**

*రామగిరి, జనవరి22, ప్రభాతవార్త*

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని జీయంతో పాటు సంబంధిత అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించడంతో, సంబంధిత అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేసిన ఎంపిపి ఆరేల్లి దేవక్క పలువురు అధికారుల తీరు మారకుంటే ప్రభావిత గ్రామాల నుంచి పోరాటం తప్పదని ఆదివారం హెచ్చారించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండల ఎంపిపి ఆరేళ్ళి దేవక్క ఒక ప్రకటన



విడుదల చేశారు. ఈప్రకటనలో రామగిరి మండలంలోని ఎక్కువ గ్రామాలు సింగరేణి సంస్థలో ప్రభావితమై ఉన్నాయని అన్నారు. ఈక్రమంలో మండలంలోని ఆయా ప్రభావిత గ్రామాల ప్రజా ప్రతినిధులను కలుపుకుంటూ సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయ్యాల్సి ఉంటుందన్నారు. ఈక్రమంలో మండలంలోని ఎంపిపితో పాటు తదితర ప్రజా ప్రతినిధులకు పోటో కాల్ ప్రకారం సమాచారం ఇవ్వాల్సి టుంటుందని గుర్తు చేశారు. కానీ ఇవేం పట్టనట్టు సింగరేణి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రకటనలో ఆరోపించారు. అదే విధంగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధిగా ఒక ఎంపిపికి ఇవ్వాల్సిన ఆయా ప్రభావిత సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాల్లో చేసే అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభాలకు ఆహ్వానించకపోవడం ఏరియాలోని సంబంధిత అధికారుల తీరుపై మండి పడ్డారు. అదే విధంగా సంబంధిత అధి కారుల తీరు మారకుంటే మండలంలోని ప్రభావిత గ్రామాలో నుంచి జీయం కార్యయలంను ముట్టడించి పోరాటం చేప్పట్టడం తప్పదని దే విధంగా సంబంధిత సింగరేణి అధికారులపై రాష్ట్ర మంత్రులతో పాటు, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదును చేయడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## దళితబంధుతో దళితులను మోసం చేస్తున్నా కెసిఆర్

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్**

*చొప్పదండి ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పేరుదళితులను మోసం చేస్తున్నదని దీని నిదర్శనం గత సంవత్సరం బడ్జెట్‌లో 17.700 కోట్లు కేటాయించి ఒక నిరుపేద కుటుంబానికి దళితబంధు ఇవ్వలేదని దళితులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిరుపేద కుటుంబాలకు దళితబంధు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రములోని ఎమ్మెల్యేలు రాష్ట్రమంత్రులు ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడే పరిస్థితిలో లేనందునే అన్ని శాఖలకు కేటాయించినటువంటి బడ్జెట్ ఖర్చు పెట్టకుండాఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తక్షణమే కేటాయించినటువంటి బడ్జెట్ ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సచివాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కరాటే బెల్ట్‌లు ప్రదానం చేసిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023కు ముఖ్య అతిథిగా హాజరైన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ విజేతలకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, శారీరకం, మానసికంగా ఆరోగ్యం కలు గుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో పోటీలను నిర్వహించిన నిర్వహకులు ప్రసన్న క్రిష్ణను, వెంకటేష్‌ను ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ అభినందించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కెసిఆర్ సేవాళం జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, డాక్టర్ శరణ్య, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కరాటే మాస్టర్స్ మొండయ్య, భూమయ్య, వెంకటేష్, సాయి క్రిష్ణ, లక్ష్మణ్, పార్టిసిపెంట్స్ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చొప్పదండి లయన్స్ క్లబ్‌కు అవార్డులు

*చొప్పదండి ప్రభాతవార్త:*




లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జి అంజనాద్రి రీజియన్‌మీట్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఈ లయన్ సంవత్సరం 2022-23 ఇప్పటివరకు చేసిన సామాజిక సేవలను గురినతంచి పలు అవార్డులు రీజియన్ చైర్మెన్ లయన్ సామ ఎల్లారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ పాల్గోని రీజియన్ ఉత్తమ అద్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి, ఉత్తమ డిస్ట్రిక్ట్ 320 జి కోర్ టీం సభ్యులు, ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ అవార్డు హరితాతహరం చేసినందుకు అ వార్డులు ఇచ్చి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సేవలను గూర్చి అభినందించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల తిరుపతిరెడ్డి కుటుంబాన్ని ఆదివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి పరామర్శించి వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈయన వెంట కరీంనగర్ జిల్లా ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సొల్లు బాబులు తదితరులు ఉన్నారు.

## బోర్ ఏర్పాటు పనులను ప్రారంభించిన ఎంపిటిసి

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

మండలంలోని జూలపల్లి గ్రామంలో గల ఆదర్శ నగర్ శ్మశాన వాటికలో ఎంపిటిసి 15 ఫైనాన్స్ నిధులతో చేపడుతున్న బోర్ ఏర్పాటు పనులను ఆదివారం ఎంపిటిసి 1 శవ్వ శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, ఎంపిటిసి 2 అబ్బిడి వినోద, సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు చొప్పరి భీమరాజు, బండ రాయలింగు, పాలక వర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## పోచమ్మ తల్లికి చలి బోనాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



ప్రతి యేట మాఘ మాసంలో అమావాస్య మరుసటి రోజున పోచమ్మ తల్లికి చలి బోనాలను సమర్పిస్తారు. ఈ మేరకు మొదటి అదివారం సందర్భంగా మండలంలోని అయా గ్రామాల మహిళలు భక్తి శ్రద్ధలతో చలి బోనాలను తీసుకొచ్చి పోచ్చమ్మకు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్ర మంలో మహిళ సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## పలు కుటుంబంను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల

*రామగిరి, జనవరి22, ప్రభాతవార్త*



మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన దాడి సతీష్ ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబంను ఆదివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. వివరాల్లోకి వేళ్లితే మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన దాడి సతీష్ ఇటీవలే వివిధ మరణించారు. కాగా మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్నలున్నారు. ఈక్రమంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నివాళ్ళుర్పించారు. ఆయన వేంట గ్రామ సర్పంచ్ దేవునూరి రజిత, మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దేవునూరి శ్రీనివాస్, తదితరులు రామగిరి కాంగ్రేస్ నాయకులున్నారు.

## ఏకగ్రీవంగా రంగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా కొయ్యడ సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా న్యాలం సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొండ వెంకట రమణ గౌడ్, తాళ్ల లక్ష్మినారాయణ గౌడ్, సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, దొమ్మటి రాజమౌళి గౌడ్, కొయ్యడ మల్లేశం గౌడ్, కొయ్యడ బాపు గౌడ్, ఉయ్యాల శ్రీధర్ గౌడ్, కొయ్యడ సదయ్య గౌడ్, సలహాదారులుగా కొయ్యడ రాంమల్లయ్య గౌడ్, బొమ్మ భూమయ్య గౌడ్, కొయ్యడ మల్లయ్య గౌడ్, దొమ్మటి రాములు గౌడ్, కొయ్యడ శంకరయ్య గౌడ్ ఎన్నిక కాగా కార్యక్రమంలో బాలసాని వెంకటేశం గౌడ్, మొలుగూరి రాజవీర్ గౌడ్, కొయ్యడ సతీష్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, తాళ్ల రాజ్‌కుమార్ గౌడ్, భీమగోని శ్రీనివాస్ గౌడ్, గుడాల మారుతి గౌడ్, కొయ్యడ రవి, కొయ్యడ సది గౌడ్, సముద్రాల సది గౌడ్, ఠాగూర్ గౌడ్, కొయ్యడ శ్రీను గౌడ్

# జగిత్యాల వార్త

## పలు కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

*రామగిరి, జనవరి22, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన పలువురు ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబాలను ఆదివారం రాత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన కంటిపూడి రాంబాబు తల్లి, అదే విధంగా సమాజిక సేవకులు నూనె రాజేశం తల్లి, ఇటీవలే వివిధ అనారోగ్య కారణాలతో మరణించారు. కాగా వీరిద్దరి కుటుంబాల సభ్యులను పరామర్శించి ఓదార్చు. అనంతరం చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళ్ళర్పించారు. ఆయన వేంట మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపిటీసీ చిదం మహేష్, కాట సత్యం, మంథని సీనియర్ నాయకులు అంజీమ్‌ఖాన్, సదానందం, శ్రీనివాస్ తదితరులు రామగిరి కాంగ్రేస్ నాయకులున్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**- కళ్యాణానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- కళ్యాణంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో మాఘ అమావాస్యను పురస్కరించుకొని సీత రామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం (రాముల బండ) జాతర మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్, జిల్లా యాదవ హక్కుల పోరాట



సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పర్శరాంగౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాకర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, క్యాషియర్ తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని సంరక్షించుకోవాలి

**పల్లెల్లో హిందూధర్మంపై విస్తృత ప్రచారం**

**ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ డా.శంకర్ సూచన**

*జగిత్యాల,ప్రభాతవార్త :*

హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంచాలకులు డాక్టర్ శంకర్ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మికవేత్తలు, ఆధ్యాత్మిక సేవా సంస్థల ప్రతినిధులు ,దేవాల యాలు, నిర్వా హకులు, సత్సంగ్ సభ్యులు ఆదివారం జగిత్యాల గీత భవన్‌లో సద్భావన సదస్సు నిర్వ



హించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లా డుతూ హిందూ సమాజం రాబోయే రోజుల్లో సమస్యలు ఎదుర్కొనే పరిస్థితులున్నాయని ఈ విషయంలో ప్రతి హిందువు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎదో ఒక చోట హిందువుల మీద ఇతర మతస్థులు దాడులు చేస్తున్నారని, వీటిని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పల్లెల్లో హిందూ ధర్మం గురించి ప్రచారం చేసి ప్రజ లను చైతన్యం చేయాల్సిన అవశ్య కత ఉందన్నారు. హిందువులను జాగృతం చేసేందుకు సేవా కార్యక్రమాలు పల్లెల వరకు కలిసికట్టుగా విస్తరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ శంకర్ అన్నారు. సమావేశంలో ప్రతినిధులు అశోక్‌రావు, తవుటు రాంచంద్రం, సాయి మధుకర్, నీలం దశరథరెడ్డి, బండారి లక్ష్మినారాయణస్వామి, జీడిగె రాము, పాంపట్టి రవీందర్, బట్టు రాజేందర్, వేముల రాంరెడ్డి, ఎలాగుర్తి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 8 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల అరిగోస

**ప్రజా క్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతాం**

**తెలంగాణ ప్రజలకు బిజెపి భరోసా...**

**బీజెపి జాతీయ కార్యదర్శి, పెద్దపల్లి మాజీ ఎంపి డా.జి.వివేక్ వెంకటస్వామి**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గత ఎనిమిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని, ప్రజలకు భరోసా కల్పించడానికే "ప్రజాగోస-బిజెపి భరోసా" అనే కార్యక్రమం చేపట్టినట్లు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, శంకర్రావుపేట, మల్లన్నపేట, వెంగలపూర్, నందిపల్లి, రాపల్లి, ఇస్రాజ్‌పల్లి, అబ్బాపూర్, చిల్వాకోడూర్, గోవిందుపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తనకు ముఖ్యమంత్రి పదవి ఎడమకాలి చెప్పుతో సమానమని వ్యాఖ్యా నించి అంబేద్కర్‌ని అవమానపరి చారని ,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడి దేశంలోని కోట్లాది ప్రజల మనో భావాలు దెబ్బతీశారని అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎనిమిదిన్నర ఏళ్ల కెసిఆర్ పాలనలో గత 70 సంవత్సరాలలో ఎన్నడూ జరగనంత అవినీతి జరిగిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంటూ రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. ఎనిమిదిన్నర ఏళ్ల పాలనలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించడానికి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అంటూ ప్రజల్లోకి వచ్చి మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 15 లక్షల నుండి 18 లక్షల వరకు నష్టపరిహారం అందిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి కేవలం 7 లక్షల రూపాయల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొని పెద్దపల్లి జిల్లా జగిత్యాల జిల్లా ప్రాంత ప్రజల నోట్లో మట్టి కొట్టారని, దీనిపై ధర్మపురి నుండి



ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ భూనిర్వాసితులకు పరిహారం ఇప్పించడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా ఉపాధ్యాక్షుడు గాజుల మల్లేషం, జిల్లా ఓబిసి అధ్యక్షులు కొక్కు గంగాధర్, గొల్లపల్లి మండల అధ్యక్షుడు కట్ట మహేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి అధికార ప్రతినిధి ఒరుగంటి చంద్రశేఖర్, కాడే సూర్య నారాయణ, స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్, వివిధ మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, మెడవేని శ్రీధర్, జెజ్జారపు లవన్, ధర్మపురి అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ నేదరి సాయికృష్ణ, మండల నాయకులు శ్రీపతుల గంగారాం, గుడ్ల కృష్ణారాజు, స్వామిరెడ్డి వెంకటేష్, కళ్యాణ్, శేఖర్, రాజు, గంగరాజం, లక్ష్మణ్, రమేష్‌రెడ్డి, అంజలి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్ టీచర్లపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన టిఎస్‌యుటిఎఫ్

*సిరిసిల్ల, ప్రభాతవార్త :*




13 జిల్లాల బ్లాక్ చేసిన స్పౌజ్ ఉపాధ్యాయులు బదిలీలకు అనుమతినివ్వాలని లకిడకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మౌన ప్రదర్శన చేస్తుంటే పోలీసులు వారిపై దాడికి దిగి వారిని పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని తమకు న్యాయం చేయండి మొర్రో అని మొత్తుకుంటున్నా ప్రభుత్వం కనికరం చూపకుండా చిన్న పిల్లలను సైతం చూడకుండా పోలీస్ స్టేషన్లకు తరలించడం బాధాకరమన్నారు.

## రూ. 12,516 విరాళం అందజేసిన ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నూతన నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణం కోసం ఆలయ సొసైటి సభ్యులు ఓదెల మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు హరిపురం ఉప సర్పంచ్ గ్యారవేని నాగరాజు యాదవ్ ను కోరగా ఆయన వెంటనే ఆలయ సొసైటి సభ్యులకు 12,516 రూపాయలు ఆలయానికి విరాళం అందజేసి తన పెద్ద మనస్సును చాటుకున్నారు. గోపరపల్లి ఉప సర్పంచ్ బండి రవి, ఆలయ కమిటి సభ్యులు తోట ఐలయ్య గౌడ్, కాసారపు ఐలయ్య గౌడ్, పాలకుర్తి రమేష్ గౌడ్, కాసారపు బిక్షపతి గౌడ్, మహేందర్ గౌడ్, పూదరి రవి గౌడ్, కాసారపు మల్లయ్య గౌడ్, తోట గట్టయ్య గౌడ్, జంగ అజయ్, రాజు, హరిపురం ఉప సర్పంచ్ నాగరాజు యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మెటుపల్లి వార్త

# ఆర్థికసాయం అందించి ఉదారతను చాటిన యాదవ సంఘం నేతలు

## - ఇల్లు కూలి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి అండ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన పాపరవేణి లక్ష్మి ఇల్లు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కూలిపోవడతో యాదవ సంఘం నేతలు ఆర్థికసాయం అందించి ఉదారతను చాటారు. ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి అండగా నిలిచి ధైర్యాన్ని నింపారు. ఆదివారం జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌ల సమక్షంలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. 30



వేలు, గ్రామ సర్పంచ్ శివజ్యోతి 50 కిలోల బియ్యం, ఎంపిటిసి బుస్స స్వప్న లింగంలు 3 వేల రూపాయలు అందించి తమ మానవత్వాన్ని చాటు కున్నారు. జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్య క్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌లు మాట్లా డుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు గొట్ల ఐలయ్య యాదవ్, ముఖ్య సలహాదారులు చంటి యాదవ్, ప్రచార కార్యదర్శి జక్కుల కొమురయ్య యాదవ్, చిగుర్ల వేణు, గ్రామ సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్ దుబ్బాక లత, బిఆర్ఎస్ నాయకులు గణప మదన్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎసిడి చార్జీలు రద్దు చేయాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జన సమితి కారా ్యలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులు విద్యుత్ సంస్థ కరెంట్ బిల్లుతో వేసిన ఎసిడి అదనపు భారం పట్ల శనివారం తీవ్ర నిరసన తెలిపారు. ఈమేరకు జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ మాట్లాడుతూ పెంచి నిత్యావసర వస్తువుల భారాన్ని మోయలేని సామాన్య జనాలపై అదనపు విద్యుత్ ఎసిడి బిల్లులు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లుగా ఉందని ప్రభుత్వ తీరును దుయ్య బట్టారు. గతంలో రెండు సార్లు విద్యుత్ బిల్లులను పెంచిన ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి వ్యాపార ధోరణిని అవలంబించుట అత్యంత హేయమై చర్య అని తెలిపారు. ఎన్నో కలలుగని సాధించుకున్న తెలంగాణాలో ప్రజాభిష్టానికి భిన్నంగా పాలన సాగుతుందని ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఉద్యమించే సమయం అసన్నమైందని నిప్పులు చెరిగారు. ప్రజల కోసం ప్రజాస్వామ్యం అనే మౌలిక రాజ్యాంగ సుత్రాన్ని మరిచి రాచరికాన్ని తలపించే కెసిఆర్ పాలనను ప్రజలు త్వరలోనే పాతాల లోకానికి తొక్కుతారాని తెలిపారు. ప్రభుత్వం ప్రజలపై వేసిన ఆదనపు ఎసిడి బిల్లును టిజెసి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెంటనే ఎసిడి బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా పక్షాన టిజెఎస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు జిల్లా పెల్లి దిలిప్, మండల నాయకులు ఏశాల గంగారెడ్డి, తరుణ్, యువ జనసమితి నాయకుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వారిపెల్లి లక్ష్మి(115)అనే శతాధిక వృద్ధురాలు మృతి చెందారు. లక్ష్మి తను మృతి చెందే వరకు తన పనులను తానే స్వంతంగా చేసుకునేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మిని గ్రామ వృద్ధుల సంఘం తరుపున్న గతంలో ఘనంగా సన్మానం చేశారు. లక్ష్మి మృతి పట్ల సర్పంచ్ మంతెన సంతోష్, ఎంపీటీసీ మంజుల నివాళులు ఆర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# కిడ్నీ బాధిత మహిళకు ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన మీనాక్షి అనే మహిళ రెండు కిడ్నీలు చెడిపోయి అనా రోగ్యం బారిన పడగా నిరుపేద కుటుంబా నికి చెందిన సదరు మహిళ వైద్య చికిత్సకు సహాయం అందించా ల్సిందిగా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుకు స్పందించి ఆమె వైద్య చికిత్స నిమిత్తం కత్తర్ ఫ్రెండ్స్ సేవా సమితి అధ్యక్షులు కారం మారుతి ఆధ్వర్యంలో సేవా సంస్థ తమ వంతు సహాయాన్ని అందజేసింది. ఈ మేరకు కత్తర్ ఫ్రెండ్స్ సేవా సమితి 10వేల రూపాయలు, 50 కిలోల బియ్యంను ఆదివారం మహిళ ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తర్ ఫ్రెండ్స్ సేవా సమితి మిత్రులు, మద్రి మురళి, కోల రాజేశం, పడాకాల వేణు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మల్లాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అరగడ్డి పెద్దులు, ఆర్గనైజింగ్ సెక్రటరిగా కడకుంట్ల వినయ్ సాహులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎర్ర రమష్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం పూలే అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల ఐక్యతకు కృషి చేస్తూ మహానీయులు కోరుకున్న సామాజిక సమానత్వం కొరకు కృషి చేస్తూ బాధితులకు అండగా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు తాటికొండ యాదగిరి తల్లి తాటికొండ భూదేవి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన భూదేవి జ్ఞాపకార్థం కోసం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చేతుల మీదుగా 400 మంది పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సెలర్ లైసెట్టి బిక్షపతి, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న సిఎం సహాయనిధి

మల్యాల, ప్రభాత వార్త:



నిరుపేదలకు ఖరీదైన వైద్య చికిత్సను అందించి వారికి సిఎం సహాయనిధి ద్వారా అండగా ప్రభుత్వం నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఆదివారం మల్యాల మండలానికి చెందిన 18 మందికి రూ. 3 లక్షల 45వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల రైతుబంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, గొర్రె గొండం సర్పంచ్ సుంకె లచ్చన్న, నాయకులు మారంపల్లి నారాయణ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మతల్లికి చలిబోనాలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మాఘమాసంలో అమావాస్య తర్వాత వచ్చే ఆదివారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి చలిబోనాలను పట్టణానికి చెందిన మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఉదయం నుంచి పోచమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటాలాడాయి. రాత్రి సమయంలో పరమాన్నం వండి మరుసటి రోజు ఉదయం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనావాయితీగా వస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆలాయానికి చేరుకుని పిల్లలను, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మొక్కులు చెలి ్లంచుకున్నారు. బెల్లంతో పరమాన్నం నైవేద్యంగా అమ్మవారికి సమర్పించారు.

# చెట్టును ఢీకొట్టిన కారు, ఒకరికి గాయాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ గుండా సిద్దిపేట వైపు వెళ్తున్న కారు వెంకయ్యకుంట సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన సంఘటనలో కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ఒకరికి గాయాలు కాగా మిగతా ముగ్గురు క్షేమంగా ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది ప్రమాదం జరిగిన సంఘటన వద్దకు హుటాహుటిన చేరుకొని పైలట్ వెంకటేశ్, టెక్నీషియన్ ప్రశాంత్‌లు కారులో ఇరుక్కుపోయిన మహమ్మద్ అనీఫా(85) అనే వృద్ధురాలిని స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారు వేములవాడ ప్రాంతానికి చెందిన వారని తెలిసింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందిన ఎస్ఆర్ఎస్‌పి రిటైర్డ్ ఉద్యోగి రామంచ చంద్రయ్య మర ణించగా వారి కుటుంబానికి గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు దేవాలయ ధర్మకర్త డాక్టర్ సతీష్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు డాక్టర్ సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాచర్ల రాజేశం, రాచర్ల కుమార్, అంబేద్కర్ యువజన అధ్యక్షులు సునీల్, రాచర్ల చందు పాల్గొన్నారు.

# ఎటూ చూసిన దుమ్ము, దూళి

**- అవస్థలు పడుతున్న వాహనదారులు**

**- టూటౌన్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 నుంచి నిత్యం బొగ్గు రవాణా చేసే లారీల కారణంగా ఎటూ చూసిన తీవ్రమైన దుమ్ము, దూళి లేస్తుంది. ఈ క్రమంలో ఆ దారి గుండా ప్రయాణించే సింగరేణి కార్మికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే బొగ్గు తరలించే లారీలపై టార్పాలిన్స్ కప్పకపోవడం, లారీల నుంచి ఎగిసిపడే దుమ్ము, దూళి రోడ్లపై పేరుకుపోవడంతో ఇక్కడ పరిస్థితులు దుర్భరంగా తయారవుతున్నాయి. ఆ మార్గం గుండా రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇది ఇలా ఉంటే రోడ్లపై గుంతలు వాహన దారులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అయితే లారీల రాకపోకల కారణంగా దుమ్ము, దూళి లేస్తూ పొగ మంచు కప్పినట్లుగా కనిపిస్తుంది. వాహనదారులు ఆదారి గుండా ప్రయాణించే సమయంలో ముందు వచ్చే సరిగ్గా కనపడక పోవడం, గుంతలుగా ఉన్న రోడ్ల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేగాకుండా లారీలలో నుంచి బొగ్గుపెళ్లలు కింద పడటంతో వాహనదారులు గాయాల పాలవు తున్నారు. ప్రజల పడు తున్న ఇబ్బందు లను తెలుసుకున్న గోదావరి ఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్యాంపటేల్, కళాధర్ రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి జిడికె 11ఎ చౌరస్తా వద్ద ఫేస్ టూ నుంచి సిహెచ్‌పి, బి పవర్ హౌస్‌కు వెళ్లే లారీలపై స్పెషల్ డ్రైవ్‌ను ఆదివారం నిర్వహించారు. టార్పాలిన్ కప్పకుండా బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీల డ్రైవర్లకు జరిమానాలు విధించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఖచ్చితంగా బొగ్గు లోడ్‌తో వెళ్లే క్రమంలో టార్పాలిన్స్ కప్పాలని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. లేకపోతే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులకు వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మరో వైపు కోరుతున్నారు.

# మానాలలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన మాధవ సేవ పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన సులోచన హస్పటల్ వైద్యులు ప్రముఖ ఫిజిషియన్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ఈఎన్‌టి నిపుణులు వద్లూరి శ్రావణ్ కుమార్, అర్థోపెడిక్ కృష్ణ చైతన్య, దంతా వైద్య నిపుణులు రాజశేఖర్, ప్రశాంత్, కంటి వైద్య నిపుణులు రఘురాం తదితరులు శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మానాల గ్రామ సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఉప సర్పంచ్ రెడ్డిపల్లి రాజయ్య, ఎంపిటిసి అనిత రెడ్డి, ఉపాధ్యాయులు గౌతం కృష్ణ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# పంటలకు మద్ధతు ధరల గ్యారంటీ చట్టం తేవాలి

**- తెలంగాణ రైతు సంఘం నాయకులు చెలుపూరి రాములు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు పండించిన పంటలకు మద్ధతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని, రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని, రైతులకు ఎరువులు ఉచితంగా ఇవ్వాలని ఆదివారం జమ్మికుంటలోని తెలంగాణ రైతు సంఘం భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెలుపూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 26న కరీంనగర్‌లో ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని అన్నారు. దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి గీతా భవన్ చౌరస్తా వరకు ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి సి 2 ప్లస్ 50 శాతం ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్ధతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మద్ధతు ధరలు రైతులకు అందేలా మద్ధతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్ధతు ధరలకు చట్టబద్ధత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలులో వస్తున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా పోలోజు రమేష్ ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రామాలయంలో ఓదెల గ్రామ విశ్వ బ్రహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వరయ్య ఆధ్వర్యంలోఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమీటిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా గ్రామ అధ్యక్షునిగా పోలోజు రమేష్, ఉపాధ్యక్షునిగా నూతి ప్రతాప్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మణపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగుల మల్యాల లక్ష్మణాచారి లను సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... సంఘం నాకు ఇంత బాధ్యత అప్పజెప్పినందుకు సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని, అన్ని రంగాలలో ముందుండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నూతి శంకర్, నాగవల్లి శ్రీమన్నారాయణ, నూతి మల్లయ్య, నూతి సత్యనారాయణ, నూతి కృష్ణ, బ్రహ్మణపల్లి రమేష్, నాగుల మల్యాల లక్ష్మిరాజ్యం, నాగవెల్లి మహేందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర మండల ప్రెస్‌క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాళ్ళబండి జనార్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. ఈకార్యక్రమంలో కొండగట్టు దేవస్థానం ఆలయ కమిటి సభ్యులు పుల్కం నర్సయ్య,ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు చిందం రాజమౌళి,మండల ప్రధానాకార్యదర్శి జారతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మంద వేణుగోపాల్,శ్రీనివాస్,మచ్చె రవి,బేతి గంగాధర్, గంగాధర రాజేశం,శ్రీరాం రవీందర్,సిహచ్. నర్సయ్య, ఎం. మధుసూధన్‌రెడ్డి,మేడి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయిలకు న్యాయం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఉపాధ్యాయిల సమస్యలు పరిష్కరించాలి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం నిర్వహించిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 317జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలు తెలపాటానికి విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన చర్యలను టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల తరుపున ఖడించడం జరిగిందన్నారు.ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ఉపాధ్యాయాలను అవమానంచడం బాధకరం అన్నారు.ఉపాధ్యాయిలు రౌడిలనడం సరికాదని అన్నారు.317 జీవో ఉపాధ్యాయులకు న్యాం చేసేల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమానాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో 6 లక్షల సిసి రోడ్లకు శంఖుస్థాపన చేసిన సర్పంచ్ ఉదయాదేవి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఆదివారం మేకల రాజు ఇంటి నుండి కొంగరి చిన్న మల్లయ్య ఇంటి వరకు 2 లక్షలు, గూడూరి శశికళ ఇంటి నుండి డి 86 కెనాల్ వరకు 2 లక్షల సిసి రోడ్డు నూనెటి సదానందం ఇంటి నుండి వంగ రాయమల్లు ఇంటి వరకు రెండు లక్షలతో సిసి రోడ్లు నిర్మాణ పనులకు సర్పంచ్ ఆకుల ఉదయా దేవి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. ప్రజల మౌళిక వసతుల కొరకు గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, కన్వీనర్ డాక్టర్ సతీష్, వార్డు సభ్యులు వంగ తిరుమల రాయమల్లు, తీగల సదానందం, అల్లం సతీష్, మీనుగు సంతోష్, క్యాతం వెంకన్న, అప్పని తిరుపతి, పందెన నరసింగం, రామినేని సునీల్, రాచర్ల రాజేశం, నూనెటి రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడిగా పిట్టల నరేష్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నారా యణ పల్లి గ్రామానికి నరేష్‌ను కేసీఆర్ సేవాదళం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం నియామక పత్రాన్ని అంద జేసినట్లు మండల శాఖ అధ్యక్షుడు బింగి రాజు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా సబ్బు అనిల్,గుర్రాల సాగర్ ప్రధాన కార్యదర్శిగా నక్క కార్తీక్,కార్యవర్గ సభ్యులు కీసర కుమార్,కార్తీక్,చొప్పరి అజయ్,సుంక చందు, కొత్తిరెడ్డి, మేమారెడ్డి, సబ్బు సంతులను ఎన్నకున్నట్లు ప్రకటించారు.

# ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి కృషి

**- సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను ప్రారంభించిన జీయం టీవిరావు**

**రామగిరి, జనవరి22, ప్రభాతవార్త:** సింగరేణి అభివృద్దిలో భాగంగా విస్తరలో భాగంగా సహకారం అందించిన ప్రభావిత గ్రామాల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆదివారం రత్నాపూర్ గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరమని ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఆధ్వర్యంలో రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్యశిబిరంను జీయం టీవిరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలోని ఓసిపి1 విస్తరణలో భాగంగా గతంలో జెఎన్‌టీయూలో జరిగిన పర్యావరణ పరిరక్షణ (పబ్లిక్ హియరింగ్‌లో) వివిధ హామీల ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి అధికారులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా, ఓసిపి1 ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను నిర్వహించడంకు గ్రామాల వారిగా క్రమపద్దతిలో ఏర్పాట్లను పరిశీలించి శిబిరాలను నిర్వహిచడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో రత్నాపూర్ గ్రామంలో నిర్వహించామన్నారు. అదే విధంగా ప్రభావిత గ్రామాల అభివృద్ధిలో కూడా ప్రత్యేక నిధులు కేటాయింస్తూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. కాగా ఈఉచిత వైద్యశిబిరాలను ప్రభావిత గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రత్నాపూర్ శిబిరంలో ఈఎన్‌టి, గైనకాలజిస్ట్, దంత, అర్థో, తదితర ప్రత్యేకావైద్యాధికారులతో శిబిరంను ఏర్పాటు చెయ్యగా గ్రామంలోని ప్రజలు వారికిఉన్న అరోగ్య సమస్యలను వైద్యులకు తెలిపి పరీక్షించుకున్నారు. వారికి తగు మందులను వైద్యులందించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ, ఆర్జీ3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, టీబీజీకెఎస్ ఆర్జీ3 ఉపాధ్యాక్షులు గౌతం శంకరయ్య, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా డివైఎస్ఎంఓ కిరణ్‌రాజ్, ఏరియా ఇంజనీరు ఎలీషా, ఫారెస్టు డిజియం బానోతు కర్ణ నాయక్, ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటరమణ, సివిల్ ఎస్ఈ పద్మరాజ్, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మీనారాయణ, ఓసిపి1 మేనేజర్ ఉదయ్ హరిజన్, ఓసిపి1 ప్రాజెక్టు ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఓసిపి1 వేల్ఫర్ అధికారి సునీల్ ప్రసాద్, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఆర్జీ3 ఎన్విరాల్‌మెంట్ అధికారి ఏం.ఎ షఫీ, ఓసిపి1 ఎన్విరాల్‌మెంట్ అధికారి కిషన్, గ్రామ ఉప సర్పంచ్ సత్యారెడ్డి, ఎంపిటీసీ, తదితరులున్నారు.




# బడ్జెట్‌లో కొండగట్టు అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలి



**మల్యాల, ప్రభాత వార్త:** ఫిబ్రవరి 3న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవాలయ అభివృద్ధికి 100 కోట్లు నిధులను కేటాయించాలని చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎంతో చారిత్రాత్మక వైభవం స్థల పురాణం కలిగిన కొండగట్టు అంజన్న ఆలయానికి ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్నారని, ఎన్నోసార్లు అధికారంలో వచ్చిన టిఆర్ఎస్ ఆంధ్రపాలకుల చేతిలో ఆలయాలు నిర్వీర్యంమయ్యాయని ప్రకటిస్తూనే, మరోవైపు ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురి చేస్తుందని ఆయన ఆరోపించారు. యాదాద్రి, భద్రాద్రి ఆలయాల తరహాలో కొండగట్టుకు నిధులు ఇవ్వాలని జగిత్యాల పర్యటన సందర్భంగా సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ అయినందున కొండగట్టు భక్తుల కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నెలరోజుల్లో 100 కోట్లు మంజూరు చేయిస్తామని పత్రిక సమావేశాలు పెట్టినప్పటికి ఇంత వరకు రూపాయి రాలేదని బడ్జెట్‌లో నిధులు కేటాయించకుంటే అంజన్న భక్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రగతి బాణం ముట్టడించేందుకు కూడా వెనకాడబోరని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కొడిమ్యాల బోయినపల్లి మండలాల అధ్యక్షులు నారాయణ, రమణారెడ్డి, నూకపల్లి సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమోహన్, జలంధర్, తిరుపతి, స్వామి రెడ్డి, తిరుపతి రెడ్డి, రాయమల్లు, మల్లేశం, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రీమియర్ లీగ్ పోటీలో పెద్దపల్లి జట్టు విజయం

**- ట్రోఫీ అందజేసిన డిసిపి రూపేష్**


**రామగిరి, జనవరి22, ప్రభాతవార్త:** మండలంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరుగుతున్న పెద్దపల్లి పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీ ఫైనల్‌కి ఆదివారం సాగింది. కాగా ఈపోటీలో పెద్దపల్లి జట్టు విజయం సాధించింది. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గత 15రోజులుగా పెద్దపల్లి పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతున్న విషయం విధతమే కాగా ఈపోటీ ఫైనల్‌కి చేరడంతో పాటు ఆదివారం ఫైనల్ పోటీ సాగించి. ఈక్రమంలో ఫైనల్ పోటీలో ఉన్న పెద్దపల్లి జటు బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 136పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 136పరుగులు చేసింది. ఈక్రమంలో రెండు జట్లు సమానంగా చేయడంతో సూపర్ ఓవర్ నిర్వహించగా పెద్దపల్లి జట్టు 5బాల్స్‌లో ఐదు పరుగులు చేసి విజయం సాధించింది. ఈక్రమంలో విజేత జట్టుకి పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ ట్రోఫీని అందజేసి అపెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎసిపిలు సారంగపాణి, గిరిప్రసాద్, బాలరాజు, సిఐలు గడిగొప్పుల సతీష్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్, అనిల్, రమేష్, చంద్రశేఖర్, ఎసైలు ఎసై కటికే రవిప్రసాద్, కమాన్‌పూర్ ఎసై మస్తాన్, తదితరులున్నారు.



# జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు అంబాల ప్రభు, ఎగిత అశోక్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మెదక్‌లోని ఇందిరా స్టేడియంలో గత రెండు రోజుల పాటు జరిగిన 11వ తెలంగాణ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో సుమారు 200 మంది క్రీడాకారులు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. 45 ప్లస్ ఏజ్ గ్రూప్‌లో జమ్మికుంట మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జావెలిన్ త్రోలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం, హైమర్ త్రోలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం, రాష్ట్ర ఇన్ఫో డైరెక్టర్ పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ శాశ్వత అధ్యక్షులు మర్రి లక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అదే విధంగా అబాది జమ్మికుంటకు చెందిన ఎగిత అశోక్ హైమర్ త్రోలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం అందుకున్నారు. వీరిద్దరూ హరియాణా రాష్ట్రంలోని కురుక్షేత్రలో ఫిబ్రవరి 16 నుండి 19 జరిగే జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జాతీయ కౌన్సిల్ మెంబర్స్ ప్రభు కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఏసిడి చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలి

**- బిజెపి మండల అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** విద్యుత్ వినియోగదారులపై అదనంగా విధిస్తున్న ఏసిడి చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని బిజెపి మండల అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు డిమాండ్ చేశారు. బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో ఆదివారం టిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఈ రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉండి ఈ రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయిపోయిందని, విద్యుత్ చార్జీల పెంపుదలతో పాటు అదనంగా ఏసిడి చార్జీల పేరుతో సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలను తగ్గించాలని, అలాగే రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా నాగంపేట సబ్ స్టేషన్‌లో రోడ్డు పైన ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, మండల ఇంచార్జీ పుప్పాల రఘు, మండల ఉపాధ్యక్షులు రాచపల్లి వెంకటేష్, సమీన్ల విజేందర్, నిమ్మల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, అధికార ప్రతినిధి రుద్రవరం రమేష్, మండల కార్యదర్శి కన్నెని సమ్మయ్య, యువ మోర్చా అధ్యక్షులు వైద్య సాయి కిరణ్, దళిత మోర్చా అధ్యక్షులు రాచపల్లి కుమార్, ఓబిసి మోర్చా అధ్యక్షులు దొంతరమైన రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఐలయ్య యాదవ్, వార్డు మెంబర్లు అల్లం స్వామి, బూత్ కమిటి అధ్యక్షులు యాద అనిల్, కొల్లూరు రాకేష్, రావుల తిరుపతి, ఎర్రబెల్లి తిరుపతి రావు, రాచపల్లి రాజకుమార్, పొన్నం తిరుపతి గౌడ్, కొండవీటి శ్రీనివాస్ కుమార్, రావి దామోదర్, పుల్లి రాజు, సిహెచ్ రాజేందర్, గిరవేణి కనకయ్య, గాదే రవి, విమోచయ నాయకులు, అమ్ము వెంకటేష్ యాదవ్, చిలుక రాజేందర్, వినవేని అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో సరుకైన... అవార్డులు

**- కార్మికులకు టోపీ పెడుతున్న నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో కార్మికుల నుంచి పైసలు గుంజేందుకు నాయకులు నానా జిమ్మిక్కులు చేస్తున్నారు. సింగరేణి కార్మికులకు యాజమాన్యం నుంచి ప్రతిష్టాత్మకంగా లభించే ఉత్తమ కార్మికుని అవార్డులను అంగట్లో పెట్టి బేరం చేస్తున్నట్లుగా ఉంది. గోదావరిఖని ఆర్జీ 1 ఏరియాలో ప్రముఖ కార్మిక సంఘం ఈ తతంగాన్ని నిర్వహిస్తుందని పెద్ద ఎత్తున అభియోగం. కార్మికుల యొక్క శ్రమను, నిజాయితీని, వారి హాజరు శాతాన్ని, పని నైపుణ్యతను బట్టి ఉత్తమ కార్మిక అవార్డులకు ఎంపిక చేస్తారు. ఇటీవల కాలంలో ఎవరు డబ్బు ఎక్కువ ఇస్తారా అని చూస్తున్న నాయకులు డబ్బులు ఎక్కువ ఇచ్చే వారికే ఉత్తమ కార్మికుని అవార్డుకు ఎంపిక చేసే విధానం జరుగుతున్నట్లు కార్మికులు చీదరించుకుంటున్నారు. ఒక కార్మిక సంఘం నాయకుడైతే కార్మికులకు ప్రతిష్టాత్మకంగా ఇచ్చే అవార్డులు కూడా అమ్ముకోవడం నీచమైన సంస్కృతని వ్యాఖ్యానిస్తున్నారు. ఆర్జీ 1 ఏరియాలో 15వేల నుంచి 50వేలకు ఈ అవార్డుల కోసం కార్మికులు కొందరు ముందుకు వస్తున్నట్లు, వారి బలహీనతను కార్మిక నాయకులు సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా ఇలాంటి పరిణామాలు ఆరోగ్యకరమైనవని కావని, అధికారులు ఎంపిక విషయంలో పారదర్శకతను పాటించాలని కోరుతున్నారు. ఈ నెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవానికి ఉత్తమ కార్మికులను ఎంపిక చేసే సాంప్రదాయం సింగరేణిలో ఉంది. ఇందుకోసం అన్ని డివిజన్ల నుంచి సంస్థ కోసం శ్రమపడే వారిని ఎంపిక చేయాలని, పారదర్శకతతో ఈ ఎంపిక నిర్వహించి, అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని సీనియర్ కార్మికులు కోరుతున్నారు.

# వేములకుర్తిలో చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలోని వేములకుర్తి గ్రామంలో మెట్‌పల్లికి చెందిన శ్రీవెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ డా.గంగసాగర్ ఆధ్వర్యంలో పిఎంపి, ఆర్ఎంపి మండల ప్రెసిడెంట్ పెంట లింబాద్రి అధ్యక్షతన ఆదివారం తన క్లినిక్‌లో చిన్నారులకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ మేరకు పెంట లింబాద్రి మాట్లాడుతూ గ్రామంలో చిన్న పిల్లలు తరుచుగా ఆనారోగ్యానికి గురవుతున్నారాని పిల్లలకు ఆనారోగ్యాన్ని నయం చేయాలని ఇట్టి శిబిరం చేపట్టినట్లు తెలిపారు. కాగా ఇట్టి శిబిరంలో సుమారు 350మందికి పైగా పిల్లల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇట్టి శిబిరంలో పిల్లలకు ఆరోగ్య విషయం గుర్తించి పరీక్షలు నిర్వహించిన మెట్‌పల్లికి చెందిన శ్రీవెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ డా.గంగసాగర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో 50శాతం బీసీలకు కేటాయించాలి

**- రామప్పను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు**

**- బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్**



**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో 50 శాతం నిధులు బిసిల అభివృద్ధి కోసం కేటాయించాలని బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా బిహార్ రాష్ట్రంలో చేసినట్లు బిసి కులగణన జరిపి జనాబా ప్రాతిపదికన తమిళనాడు, చత్తీస్‌గడ్, జార్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల వలే బిసి రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. బండి సంజయ్ కేంద్రంతో కొట్లాడి బిసి రిజర్వేషన్ల పెంపు గురించి మాట్లాడిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని డిమాండ్ చేశారు. 300ల రోజుల బహుజన రాజ్యాధికార యాత్రలోభాగంగా 172వ రోజు చొప్పదండి మండలంలో పర్యటించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 317 జిఒ వల్ల



ఇబ్బందులు పడుతున్న టీచర్ల సమస్యలు తీర్చకుండనే ఎన్నికల కోసం హఠాత్తుగా టీచర్ల బదిలీలు చెపడుతున్నారని విమర్శించారు. స్పౌజ్ బదిలీ సమస్యలుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. రామప్ప దేవాలయనికి యునెస్కో గుర్తింపు రావడానికి బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఉందన్న ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను ఖండించారు. ప్రభుత్వం రామప్పఅభివృద్ధికి ఎన్ని కొట్లు విడుదల చేసిందో లెక్కలు చూపాలని అన్నారు. యాదాద్రి, భద్రాద్రికి కేటాయించినన్ని నిధులు రామప్ప, రాజరాజేశ్వర దేవాలయం, కీసర గుట్ల, ఐనవోలు మల్లికార్జున దేవాలయం, కొమురవెల్లి మల్లన్న దేవాలయాలను ఎందుకు అభివృద్ధి చేయాలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు నల్లాల శ్రీనివాస్, జిల్లా ఇంచార్జీ నల్లాల రాజేందర్, నియోజకవర్గ ఇంచార్జి కొంకటి శేఖర్, మంద రవీందర్, నియోజక వర్గ అద్యక్షులు మహంకాళి, తిరుపతి, మహిళా జోనల్ కన్వీనర్ స్వరూప, నియోజక వర్గ మహిళ నాయకురాలు అనూష, స్వప్న, తదితరులు పాల్గోన్నారు.

# నాణ్యత ప్రమాణాలు లోపిండంతోనే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజిలు

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మిషన్ భగీరథ ప్రాజెక్టు పైప్‌లైన్ లీకేజిలు నాణ్యత ప్రమాణాల లోపంతోనే సంభవించాయని ఇట్టి లీకేజిలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం పేర్కొన్నారు. ఆదివారం పట్టణ శివారులోని వెంకట్రావుపేటలో మిషన్ భగీరథ పైప్‌లైన్ కల్గిన ప్రాంతాన్ని కాంగ్రెస్ శ్రేణులు పరిశీలించారు. ఈమేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు ఎక్కడపడితే అక్కడ లీకులకు గురవుతున్నాయని నాణ్యత ప్రమాణాల లోపంతోనే జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన లబ్ది కొరకు కాంట్రాక్టర్‌తో కుమ్మకై కమీషన్ల కొరకు స్వలాభం కోసం నాణ్యత ప్రమాణాలు గాలికోదిలేసారాన్నారు. సంబంధితాధికారులు స్పందించి వెంటనే లీకేజిలకు మరమ్మత్తులు చేపట్టి ఏ ఇబ్బంది కల్గకుండా పట్టణ ప్రజలకు, గ్రామాలలోని ప్రజలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం శేఖర్, పుల్ల రాజగౌడ్, చింతకింది శ్రీధర్, చంద్రశేఖర్, ఎండి ఆజీమ్, ఆమీర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఉండాలి

**- ఆధ్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గోలి మోహన్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామాలాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ముఖ్యపోషిక పోచించాలనీ ఆధ్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అకర్షితులు కాకుండా, సన్మానమార్గంలో వెళ్లాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికి, ప్రభుత్వం ప్రకటించే ఉద్యోగ ప్రకటనలకు యువకులు పోటీ పడి ఉద్యోగం సాధించాలన్నారు. ప్రైవేట్ సంస్థలు సైతం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించేందుకు దోహదపడుతున్నాయి. తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేములవాడలో నిరుద్యోగ మేళా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్‌లు, స్థానికులు ఉన్నారు.



# పుట్టల మల్లన్న ఆలయ కమిటి నియామకం



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ శివారు పుట్టల మల్లన్న ఆలయ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ కమిటి చైర్మన్‌గా చేకూట మహేష్‌యాదవ్,వైస్ చైర్మన్‌గా ఎక్కల్‌దేవి కొమురయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్‌యాదవ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేస్తామన్నారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన స్థానికులకు, భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ పథకాలు అమలవ్వాలంటే కేసీఆర్ ప్రధాని కావాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణలోని పథకాలు అమలవ్వాలంటే సిఎం కెసిఆర్ దేశ ప్రధాని కావాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కెసిఆర్ నాయకత్వంలో దేశంలో సంక్షేమ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం, ప్రతి ముఖంలో ఆనందం వెల్లి విరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఇటీవల ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభ, దేశంలోనే కనివిని ఎరగని రీతిలో జరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఈ సభలో పాల్గొని, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలలో ఈ పథకాలను అమలు చేస్తామని చెప్పడంలో కెసిఆర్ సంక్షే పాలన మనకు అర్థమవుతుందని అన్నారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గాన్ని తాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుపుతానని అన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో రామగుండంలోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు తదితరులున్నారు.

# మార్కెట్ కమిటీ స్థలాన్ని పరిశీలించిన పాలకవర్గం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న స్థలాన్ని రుద్రంగి మార్కెట్ కమిటీ పాలకవర్గం వారు ఆదివారం పరిశీలించారు. చందుర్తి కాకుల గుట్టలో గల 442/1 సర్వే నెంబర్‌లో గల ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా ఆదివారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందని మార కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మార్కెట్ కమిటీ స్థలాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కంటె రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పోతరాజు నగేష్, కుమ్మరి మల్లయ్య, మహేందర్, ఎండీ బాబా, తలారి మనీ, నగరం శంకర్ తదితరులు ఉన్నారు.



# జీవో 317 బాధిత ఉపాధ్యాయుల అక్రమ అరెస్టు శోచనీయం

**- బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ**

**చందుర్తి, ప్రభాతవార్త :**
317 జీవో పేరుతో ఇతర జిల్లాలకు స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరూ రాబోయే బదిలీలలో తమకు ప్రాధాన్యం ఇచ్చి స్థానిక జిల్లాలకు వెళ్లేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, హైదరాబాద్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రయత్నించిన ఉపాధ్యాయులను ముందస్తుగానే అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీ నారాయణ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని స్థానికేతరులుగా బదిలీ కాబడిన ఉపాధ్యాయులకు రాబోయే బదిలీల్లో ప్రాధాన్యం కల్పించి వారు కోరుకున్న స్థానిక జిల్లాల్లోని ఖాళీల ఆధారంగా బదిలీకి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిన్న 317 జీవో బాధిత ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని, భార్య భర్తలు ఒకే జిల్లాలో పనిచేసే విధంగా అంతర్ జిల్లా బదిలీలను 13 జిల్లాల ఉపాధ్యాయులకు వర్తింపజే



యాలని కోరుతూ తలపెట్టిన నిరసన దీక్ష సందర్భంగా 317 జీవో బాధిత ఉపాధ్యాయుల అరెస్టులు అక్రమం, శోచనీయమన్నారు. స్పౌజు ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆందోళన చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన చేసిన "మీరు టీచర్లా-రౌడీలా" అనే వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ధర్నాకు వచ్చే ప్రతి ఉపాధ్యాయులకు కూడా తప్పకుండా సెలవు పెట్టి వస్తారని అది తెలిసి కూడా ఆమె ఆగ్రహం వ్యక్తం చేయడం శోచనీయమన్నారు. అక్కడి ఉపాధ్యాయుల వివరాలు కనుక్కోమని డివోల ద్వారా తనిఖీ చేయించడం ఆమె నిరంకుశత్వానికి నిదర్శనమని, సాటి ఉద్యోగులకు సహాయం చేయడం పోయి వ్యతిరేకంగా మాట్లాడడాన్ని బిసి ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# ఆర్థికసాయం అందించి ఉదారతను చాటిన యాదవ సంఘం నేతలు



**- ఇల్లు కూలి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి అండ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన పాపరవేణి లక్ష్మి ఇల్లు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కూలిపోవడతో యాదవ సంఘం నేతలు ఆర్థికసాయం అందించి ఉదారతను చాటారు. ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి అండగా నిలిచి ధైర్యాన్ని నింపారు. ఈ మేరకు భారీ వర్షాలకు ఇల్లు కూలి వీధినపడ్డ పాపరవేని లక్ష్మి కుటుంబానికి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి ఆదివారం జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌ల సమక్షంలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి మిరాల భాస్కర్ యాదవ్ 5 వేలు, మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో 30 వేలు, గ్రామ సర్పంచ్ శివజ్యోతి 50 కిలోల బియ్యం, ఎంపిటిసి బుస్స స్వప్న లింగంలు 3 వేల రూపాయలు అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు గొట్ల ఐలయ్య యాదవ్, ముఖ్య సలహాదారులు చంటి యాదవ్, ప్రచార కార్యదర్శి జక్కుల కొమురయ్య యాదవ్, చిగుర్ల వేణు, గ్రామ సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్ దుబ్బాక లత, బిఆర్ఎస్ నాయకులు గణప మదన్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

**- కళ్యాణానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- కళ్యాణంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో మాఘ అమావాస్యను పురస్కరించుకొని సీత రామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం (రాముల బండ) జాతర మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్, జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పర్శరాంగౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాకర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, క్యాషియర్ తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తన ప్రతిపాదనను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన జడ్పి చైర్మన్‌కు కృతజ్ఞతలు

**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని మచ్చుపేట బహుగుళ్ల దేవస్థానంకు వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మించాలని తన ప్రతిపాదనను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లిన పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు ముత్తారం మాజీ సింగల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగినేని జగదీశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 2022 సంవత్సరం నవంబర్‌లో మచ్చుపేట బస్టాండ్ నుంచి బహుగుళ్ల దేవస్థాణంకు సిసి రోడ్డు కావాలని ప్రతిపాదన చేయగా, నిధుల మంజూరుకు మంత్రి దయాకర్ రావు సముఖత వ్యక్తం చేశారని, తన ప్రతిపాదనకు మద్ధతుగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం మంత్రి దయాకర్ రావుకు ఈ రోడ్డు నిర్మాణంకై నిధులు మంజూరు చేయాలని కోరడం పట్ల మండల ప్రజల పక్షాన ఆయనకు జగదీశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, గ్రామ శాఖ అధ్యక్షులు వెలమరెడ్డి సంజీవ రెడ్డి, నాయకులు అమ్ము కుమార్ యాదవ్, బోయ సురేష్ తదితరులున్నారు.

## నూతన బోరు మోటారుకు భూమిపూజ



**రుద్రంగి, ప్రభాతవార్త :**
జడ్పీ నిధులతో వెన్నెల సంక్షేమ సంఘం భవనంలో నూతన బోరు మోటారు ఏర్పాటుకు జడ్పీటీసీ గట్ల మీనయ్య ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బోరు మోటార్‌కు లక్షా యాభై వేల జడ్పీ నిధులు రావడం జరిగిందని, నిధుల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆకుల గంగారాంను రుద్రంగి గంగపుత్ర సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ జమీలా బేగం, నాయకులు గంగం మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొట్టిన కారు.. ఒకరికి గాయాలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
ముస్తాబాద్ గుండా సిద్దిపేట వైపు వెళ్తున్న కారు వెంకయ్యకుంట సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన సంఘటనలో కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ఒకరికి గాయాలు కాగా మిగతా ముగ్గురు క్షేమంగా ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది ప్రమాదం జరిగిన సంఘటన వద్దకు హుటాహుటిన చేరుకొని పైలట్ వెంకటేశ్, టెక్నీషియన్ ప్రశాంత్‌లు కారులో ఇరుక్కుపోయిన మహమ్మద్ అనీఫా(85) అనే వృద్దురాలిని స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారు వేములవాడ ప్రాంతానికి చెందిన వారని తెలిసింది.

## స్పౌజ్ టీచర్లపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన టిఎస్‌యుటిఎఫ్




**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
13 జిల్లాల బ్లాక్ చేసిన స్పౌజ్ ఉపాధ్యాయులు బదిలీలకు అనుమతినివ్వాలని లకిడకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మౌన ప్రదర్శన చేస్తుంటే పోలీసులు వారిపై దాడికి దిగి వారిని పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని తమకు న్యాయం చేయండి మొర్రో అని మొత్తుకుంటున్నా ప్రభుత్వం కనికరం చూపకుండా చిన్న పిల్లలను సైతం చూడకుండా పోలీస్ స్టేషన్లకు తరలించడం బాధాకరమన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా

### రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా ముఖ్యమంత్రి, కేటిఆర్‌ల చొరవతోనే అభివృద్ధి చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్



ప్రభాతవార్త,గంగాధర.

చొప్పదండి నియోజక వర్గన్ని అన్ని విధాలుగు అభివృద్ధి పథంలో తీసుకు వచ్చానని అధి ముఖ్యమంత్రి చొరవతోనే అభివృద్ధి జరిగిందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండలం బూరుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరులతో ముచ్చటించారు.. 654 నాలుగు కోట్లు నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు ఇబ్బందులు తెలిసిన వాడిగి ప్రజల కష్టాలను గుర్తించి సమస్యలు తీరుస్తున్నాని అన్నారు. ముఖ్యమంత్రికి తనపై ఉన్న నమ్మకంతో నిధులు ఇస్తున్నారని అన్నారు. ఆదనపు టిఎంసి కాలువ నిర్మాణం,నారాయణపూర్ కుడి ఎడమ కాలువ నిర్మాణాల కోసం రైతుల,ప్రజల సమస్యలు ముఖ్యమంత్రికి వివరించి భూసేకరణ చట్టప్ర కారంగా నష్టం జరుగకుండా నిధులు అందే విధంగా చూశానని అన్నారు.మోతె రిజర్వాయర్ తూంల ఏర్పాటుకు నిధులు విడుదల అయ్యాయని అన్నారు. కొండయపల్లి నుండి ర్యాలపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించానన్నారు. త్వరలోనే పనులు మొదలవు తాయని అన్నారు. నారాయ ణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల కోసం ప్రత్యేకంగా ముఖ్య మ త్రి వద్ద చర్చించానని త్వరలోనే సమస్య పరిస్కరించ బడుతాయని అన్నారు. గ్రామ సభ ఏర్పాటు చేసి నిర్వాసి తులను గుర్తించి పరిహారం అందిస్తానని అన్నారు. చొప్పదండి మున్సిపాలిటికి 72 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించానని అన్నారు. నియోజకవర్గాంలోని ప్రతి మండలంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. చొప్పదండి నియోజక వర్గం కాళేశ్వరం జలాలతో వాటర్ హబ్‌గా మారతుందని అన్నారు.




## వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి 11వ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ జ్యోతి వాస్తు పండితులు నమిలకొండ రమణచార్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుండి విష్వక్సే న పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, నిత్య పూర్ణాహుతి ఉత్స వాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పండితులు నమిలకొండ రామకృష్ణచార్యులు, భరత్ స్వామి, అరవింద ఆచార్యులు, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ ఆచార్యులు, దివ్య ప్రబంధం శాస్త్రి, భరత్ కుమారచార్యులు, రామ్ శ్యామ్, ఆలయ అధ్యక్షులు రమణ రెడ్డి, గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి, కార్య నిర్వాహకులు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### -- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఆదివారం వీణవంక మండలం వాలీబాల్ క్రీడాకారులకు వీణవంక సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రెస్సు ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీర ధారుడ్యం, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. యువత ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడి మోసపోతున్న కాలంలో ఇలాంటి క్రీడాలను ప్రోత్స హిస్తున్న పోలీస్ వారికి, గ్రామపెద్దలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి లత శ్రీనివాస్, రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్స య్య, వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ భానుచందర్, నీల పున్నమి చందర్, నాని, మండల యువత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళం అందజేత

### - దాతను సన్మానించిన కమిటీ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన తీర్థాల కుమారస్వామి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాత తీర్థాల కుమారస్వామిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపీటిసి బండారి సుధాకర్, కమిటీ సభ్యులు అల్లం లక్ష్మిరాజ్యం, పెట్టెం లింగయ్య, పెట్టెం నారాయణ, గ్రామస్తులు బగ్గని శ్రీనివాస్, అల్లం తిరుపతి, బుద్దె కొమురయ్య, తీర్థాల సురేందర్, కొక్కు రాజేశం పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త స్వర్గీయ బీనపల్లి కుమార్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుడ్యం పెంపొందుతాయని తెలిపారు.

# జమ్మికుంట (ఐజెయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నర్సిని శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా నర్సిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యక్రమం ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు తాడూరి కరుణకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌లు హజరయ్యారు. వారి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. నర్సిని శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు 4వ సారి వరుసగా జమ్మికుంట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దూలం అంజయ్య గెలుపొందారు. ఒక్క ప్రధాన కార్యదర్శి ఎన్నికకు మాత్రమే నలుగురు పోటి పడగా ఇద్దరూ అభ్యర్థులు గణేష్, రఘుపతి పోటి నుండి విరమించుకోగా గంగారపు రఘుబాబు, దూలం అంజయ్యలు పోటీ లో నిలిచారు. వీరికి ఓటింగ్ నిర్వహించగా మొత్తం 47 ఓట్లు పోలు కాగా దూలం అంజయ్యకు 25 ఓట్లు, గంగారపు రఘు బాబుకు 22 ఓట్లు పడ్డాయి. మూడు ఓట్ల మెజార్టీతో దూలం అంజయ్య



గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా కొలగాని రాజేందర్, ఒల్లాల రవీందర్, పెరుమాండ్ల సదానందం, సహాయ కార్యదర్శులుగా కందికట్ల మధుసూదన్, యాద చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా బొనగాని యాదగిరి, పెరుమాండ్ల రవీందర్, కోశాధికారిగా ఎండి అన్వర్, కార్యవర్గ సభ్యులుగా రవీంద్ర చారి, పొలంపల్లి శ్రీరామ్ రెడ్డి, పనికరి మహేష్ యాదవ్, కాసర్ల రవీంద్ర చారీలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, జమ్మికుంట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు తాడూరి కరుణాకర్, గాండ్ల శ్రీనివాస్, నర్సిని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గం తోటి జర్నలిస్ట్ సభ్యుల సమస్యల పరిష్కరానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్‌లకు నివేశన స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేలా పాటు పడాలని సూచించారు. జమ్మికుంటలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నర్సరి శ్రీనివాస్ ను పాత్రికేయులు పట్టణ ప్రముఖులు గజమాలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అనుమాస రాజేందర్, అయిత సంపత్, ఎదులాపూరం నరేందర్, చందా రాజు, ఎండి. నసీరుద్దీన్, సీటి కేబుల్ బాబా, నేరెళ్ళ రఘుపతి, ముంజాల సాయికుమార్, ఎబూసి శ్రీనివాస్, రచ్చ గణేష్, మూల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వేచ్ఛా జేఏసి కార్యక్రమం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా కేంద్రంలో నేడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే స్వేచ్ఛ జేఏసికి ఆదివారం రోజు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా రేపు జరుగబోయే కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భావ స్వేచ్ఛ ప్రకటనపై నిరసన తెలియజేస్తూ శాంతియుత మానవహారం చేయడానికి నిర్ణయం చేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్ని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. నిర్మల్ జిల్లా దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు కె.వెంకటస్వామి బుద్ధ విహార్ ప్రసిడెంట్, బొడ్డు లక్ష్మణ్ మాల మహానాడు, గోవింద్ ఎల్‌హెచ్‌పిఎస్, రాజ కుమార్ భారత్ నాస్తిక సమాజం. జగ న్మోహన్ బీఎస్పీ బన్సీలాల్ రాథోడ్ బీఎస్పీ, బేర పరమేశ్వర్ ఎస్సీ,ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ కొంతం అడెల్లు మాల మహానాడు, పోశెట్టి, వెంకటేష్ పిడిఎస్‌యు, భోజన్న సిపిఎంఎల్ న్యూడ మొక్రసి, సయ్యద్ హైదర్ బీఎస్పీ, గంగాధర్ ట్రాన్స్‌కో, బాపన్న బీఎస్పీ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా అన్ని దళిత బహుజన నాస్తిక హేతువాద బహుజన సంఘాలు మద్దతు తెలుపుతూ నేడు జరుగబోయే కార్యక్రమానికి నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ట్యాంక్‌బండ్ వద్దకు మధ్యాహ్నం 12 గంటలకు మానవహారం కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కనకాపూర్ మహాలక్ష్మి ఆలయ పున: నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ పున: నిర్మాణానికి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆదివారం రోజు భూమిపూజ చేశారు. అనంతరం కనకాపూర్ గ్రామంలో ఈనెల 29న బుద్ధ విహార్ ప్రారంభోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలయి నరేష్, ఉప సర్పంచ్ నర్సయ్య, పిఎసిఎస్ చైర్మెన్ సిరిపురం రత్నాకర్‌రావు, సాయరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, బుద్ధ విహార్ కమిటి సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ ఆలయ నూతన కమిటి ఎన్నిక

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింతకుంటవాడ కాలనీలో శ్రీ కాలభైరవ స్వామి మందిరం నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అడప రాజశేఖర్, కార్యదర్శిగా బద్రిశేఖర్, కోశాధికారి బండారి నరేష్, ఉప కార్యదర్శిగా అడప సాయినాథ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండ్రత్ వెంకటరమణ, అడప విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ అడప పోశెట్టి, మున్నూరుకాపు అధ్యక్షులు మెంగ రాములు, కందుల శేఖర్, ఆంజనేయ యూత్ అధ్యక్షులు అడప శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బధిర ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకార్యవర్గం ఎన్నిక

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని టిఎన్జీవో సంఘ భవనంలో ఆదివారం ఉమ్మడి జిల్లా బధిర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా జి.దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.సాయినాథ్‌లు ఎన్నికయ్యారు. టిఎన్జీవో నిర్మల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా కుడాల రవికుమార్, ఎన్నికల్లో గెలిచిన బధిరులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, సల్ల రాములు, ప్రధాన కార్యదర్శి సంతోష్ శెట్టి, ఉపాధ్యక్షులు కిరణ్, మహేష్‌బాబు, రవి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులు

ముధోల్, ప్రభాతవార్త :



సిద్దిపేట జిల్లా తడ్కపల్లి విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఈనెల 20,21,22 తేదిల్లో జరిగిన శ్రీ సరస్వతి విద్యాపీఠం రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో కిశోరవర్గ బాలికల కబడ్డీలో ముధోల్ శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబరిచి ప్రథమస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానాచార్యులు సారథి రాజు ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరు క్షేత్రస్థాయిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో జరిగే ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## వీడీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ గ్రామాభివృద్ధి కమిటి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుంజాల నారాయణ, ఉపాధ్యక్షులుగా ఆనంద్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా కేదారి నారాయణ, కోశాధికారిగా మేత్రి సాయినాథ్, సహాయ కార్యదర్శిగా పెద్దకర్రోల మోహన్, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, ఎంపిటిసి దేవోజి భూమేష్, తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను, మాజీ కార్యవర్గ సభ్యులను, గ్రామస్థులు శాలువతో సన్మానించారు.

## పోచమ్మ బోనాల్లో అసౌకర్యానికి గురైన భక్తులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మాఘమాసం చలి బోనాలకు మున్సిపల్ అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ప్రియదర్శినినగర్, ఇందిరానగర్, మినీ ట్యాంక్‌బండ్, కురాన్నపేట్ ప్రాంతాల్లో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అసౌకర్యాల నడుమే భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.



# నిర్మల్ వార్త



## సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి రూ.లక్ష విరాళం

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రోజున శ్రీ సాయిబాబాను దర్శించుకున్న నిర్మల్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్‌రావు దర్శనం అనంతరం సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి ఆయన లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కమిటి అధ్యక్షులు ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, ఆలయ కమిటి సభ్యులు శాలువ, సాయిబాబా ఫోటో ఫ్రేమ్‌తో సన్మానించారు. ఆయన వెంట కల్వకుంట్ల చంద్రశేఖర్‌రెడ్డి, గర్నమెంట్ ప్లీడర్ నిర్మల్ జిల్లా శ్రీ విశ్వాస్‌రెడ్డి ఫోక్సో కోర్ట్ అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రమణరావు, సబ్ కోర్టు అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, తదితరులు ఉన్నారు.

## మాస్టర్‌ప్లాన్‌పై బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం

నిర్మల్, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు మాస్టర్‌ప్లాన్‌పై బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, జిల్లా నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో మాస్టర్‌ప్లాన్ అమలు విషయంపై మండిపడ్డారు. ఈ మాస్టర్ ప్లాన్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకే లాభం చేకూర్చేలా చేశారని, దీనిపై నిర్మల్ పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి మాస్టర్‌ప్లాన్ రద్దయ్యే వరకు పోరాడుతామని చెప్పడం జరిగింది. నిర్మల్ ప్రజలకు అందుబాటులో మాస్టర్ ప్లాన్ ఉంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, కౌన్సిలర్లు కత్తి నరేంధర్, మాజీ కౌన్సిలర్ పొడెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామికమని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జర్నలిస్టులపై లంబాడాల హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్, గౌరవ అధ్యక్షులు భుక్యా కిషన్ నాయక్, రాష్ట్ర నాయకులు డాక్టర్ బాపురావు, ఎస్టీసెల్ రాష్ట్ర కన్వీనర్‌లు పాల్గొన్నారు.



# జంగుబాయి పూజలో ఎమ్మెల్యే దంపతులు



కౌటాల,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో ఆదివారం ఆదివాసి ఆరాధ్యదైవమైన జంగుబాయి దీక్ష ప్రత్యేక పూజ క్యాక్రమాలు నిర్వహించారు. 31 రోజులుగా దీక్ష తీసుకున్న భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుష్యమాసంలో ఆదివాసీలు ఈ దీక్ష పూనుకొని ఒకపూట భోజనం చేస్తూ దినమంతా దైవ నామస్మరణతో అధ్యాత్మీకతతో ఉండటం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే దంపతులు కోనప్ప రమాదేవి దీక్షపరులకు పూలు, జాకెట్ పీసులను అందించి అన్నదానం ఏర్పాటు చేశారు. మండలంలోని వర్దండి గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 150 మంది జంగుబాయి దీక్షపరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు, డీసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, విర్దండి సర్పంచ్ మడావి రేణుక, కౌటాల సర్పంచ్ ఒజ్జెల మౌనీష్, మొగడ్ దగడ్ ఎంపిటిసి మనీష్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, సంతోష్, రాంచందర్, రమేష్, ఆగాయ్యతో పాటు దీక్ష పరులు ఉన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి.

**-రెండు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి**
**-కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించాలి**
**-తెలంగాణ ఉద్యోగులను కెసిఆర్,కెటిఆర్**
**-ఆంధ్రోళ్లకు తాకట్టు పెడుతున్నారు.**
**-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని,ఈ రెండు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ వార్డు కమిటీల నియామకం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్‌జోడో యాత్రకు కొనసాగింపుగా ఫిబ్రవరి 6 నుండి రాష్ట్రంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం చేపడుతున్నామన్నారు.కాంగ్రెస్ శ్రేణులను కార్యోన్ముకఖులను చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు పట్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొని ఉందన్నారు.సామాన్యుల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని,స్విస్ బ్యాంక్‌లోని నల్లధనాన్ని వెలికి తీస్తామని చెప్పిన బిజెపి పెద్ద నోట్ల రద్దుతో ఆ అంశాన్ని మూలన పడేసిందని అన్నారు.కాంగ్రెస్ పాలనలో 2014 ముందు అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధర 125 డాలర్లు ఉండగా,పెట్రోల్ రూ.70-75కు డీజల్ రూ.50-55కు అందజేశామని గుర్తు చేశారు.నేడు బిజెపి పాలనలో అంతర్జాతీయ క్రూడాయిల్ ధర 75 డాలర్లకు తగ్గిన పెట్రోల్ రూ.110కి పెరిగిందని డీజిల్ నూరుశాతం పెరిగి రూ.100కు చేరిందన్నారు.సామాన్యులు నిత్యావసర వస్తువులుగా మారిన పెట్రోల్,డిజీల్, గ్యాస్, సిలిండెర్ ధరల పెంపుతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు.

**గ్యాస్ సిలిండర్ ధర రూ.1100పెరిగింది...**

కాంగ్రెస్ పాలనలో సామాన్యులపై భారం పడకుండా గ్యాస్ సిలిండర్‌పై రూ.700 రాయితీ కల్పించిన విషయం ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు జీవన్‌రెడ్డి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం 6 కిలోల బియ్యం ఇస్తున్నామనే నెపంతో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను కనుమరుగు చేసిందని విమర్శించారు.2009లో జగిత్యాలలోని ఇల్లులేని నిరుపేదలను 4000 మందిని గుర్తించి స్థల సేకరణ చేసి అర్హత ప్రాతిపాదికన ఇల్లు మంజూరు చేసామన్నారు. 2014కు ముందు కాంగ్రెస్ పాలనతో నేటి ప్రభుత్వాల పాలనను పోల్చుతూ ప్రజలను చైతన్య పరచాలని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టుతో బీర్‌పూర్ మండలంలోని రైతులు సుమారు ఐదు నుండి పదివేల ఎకరాల సాగు కోల్పోయారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రోళ్లవాగు ప్రాజెక్టు అరగుండాల ప్రాజెక్టు,లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న చేపట్టనున్న కార్యక్రమానికి రైతులు, మత్స్యకారులు,కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చి, విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం,ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేంధర్,పులి రాము, సరిత,రమేష్‌రావు,మైనారీటి మన్సూర్, నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం

## వంజరి సంఘం నూతన అధ్యక్షులు ఆంజనేయులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

వంజరి సంఘ సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆ సంఘం నూతన అధ్యక్షులు నవ్వొతు ఆంజనేయులు అన్నారు.ఆదివారం గంజ్‌రోడ్డులోని సంఘ కార్యాలయంలో కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకార బాధ్యతలను చేపట్టారు.అధ్యక్షులుగా నవ్వొతు ఆంజనేయులు,ఉపాధ్యాక్షులుగా బానుక రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కొండెరి రాము,సహాయ కార్యదర్శిగా శంకర్‌లను ఎన్నికల అధికారులు కొండెరి గంగాధర్,దాత్నక ధర్మేంధర్,కొండెరి లక్ష్మినారాయణ,కాలేరి శ్రీనివాస్,కోయ బీమయ్యలు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం కుల పెద్దలు,వివిధ గ్రామాల వంజరి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు అడ్లూరి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన వెల్పుగొండ కుమారస్వామి భార్య చనిపోగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.వెంట గొల్లపల్లి మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,ఇస్రాజ్‌పల్లి సర్పంచ్ చిర్ర గంగాధర్,భీమ్‌రాజ్‌పల్లి సర్పంచ్ రేవెల్ల సత్యనారాయణగౌడ్,బొంకూర్ ఉప సర్పంచ్ ఆవునూరు శ్రీధర్,ముల్కాల శ్రీనివాస్,ములకాల దేవేంధర్,మాదాసు వెంకటేష్,వార్డు మెంబర్ సిరికొండ తిరుపతి ఉన్నారు.



# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## జర్నలిస్టును పరామర్శించిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణ జర్నలిస్టు మొహమ్మద్ ముఖషీర్ హుస్సేన్ కొన్ని రోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతుఉండటంతో విషయం తెలుసుకున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే-ఐజేయు) కుమ్రం భీం ఆసిఫాబాద్‌న జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , సంఘం నాయకులు జర్నలిస్టులతో కలిసి శనివారం రాత్రి జర్నలిస్టు ముఖషీర్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఆయన వెంటా టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తిరుమలచారి, టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు మెహరాజ్‌ఖాన్, గంధం శ్రీనివాస్, మిర్జా షఫిఉల్ల, నవాజిష్ అలీ, మిలిన్‌కుమార్, జాడే రాందాస్, తదితరులు ఉన్నారు.

## అధ్యాత్మీకతోనే మానసికోల్లాసం

**- జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి**

జైనూర్,ప్రభాతవార్త :



అధ్యాత్మీక చింతనతోనే మానసికోల్లాసం కలుగుతుందని జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు నివాసంలో నిర్వహించిన యజ్ఞ పూజల్లో జంగులింగు దీక్ష చేపట్టిన భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని విస్మరించకుండా ఆదివాసులు పుస్య మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు ఆదివాసం సంస్కృతిని పాటించాలన్నారు. యజ్ఞపూజ నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు దంపతులకు ఆదివాసి సాంప్రదాయబద్ధంగా దుస్తులు కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో కెరమెరి జడ్పీటిసి దుర్పతబాయి, ఎంపిటిసి భగవంత్‌రావు, సర్పంచ్‌లు మడావి భీంరావు, శ్యాంరావు, మారుతి, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలీ భవనంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఓల్డ్) కాగజ్‌నగర్‌లో పదవ తరగతి 2005-06 బ్యాచ్‌కు చెందని పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు దూడం జగదీష్, ఉపాధ్యాయులు దేవాజి, డిపిసి నర్సింహారావు, శ్రీలత, అనురాధ బాయి, ప్రమీల, పర్శ చంద్రశేఖర్, పివి కిషన్‌రావు, రాయలమ్మ, బాపుగౌడ్, వేణులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్న వంశీ, పుల్లూరు ఉమామహేశ్వర్, నాగేంద్రబాయి, ప్రవీణ, ప్రవళిక, ప్రజిత్, మిట్టసాయి, నర్సయ్య, పార్వతి మహేష్, బాష్కర్, కిరణ్, రంగు రాజుపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి నా బిడ్డను నాకియ్యి

**- తల్లి కండ్ల ముందే గోదావరిలో మునిగి మృతి చెందిన యువకుడు**
**- కాపాడుకోలేకోయిన కుటుంబ సభ్యులు**
**- తల్లడిల్లిన తల్లి హృదయం**

హాజీపూర్, ప్రభాతవార్త

తల్లి,తండ్రి కండ్ల ముందే కొడుకు గోదావరిలో గల్లంతై, మృతి చెందిన ఘటన హాజీపూర్ మండలంలోని ముల్కల్ల పుష్కర ఘాట్‌లో చోటుచేసుకుంది. కొడుకు మునిగి పోతున్న కాపాడుకోలేని నిచ్చల స్థితిలో తల్లిదండ్రులు... పూర్తిగా మునిగిన కొడుకు కనపడకపోయేసరికి "ఓ గంగమ్మ నా కొడుకును నాకీయమ్మ" అంటూ తల్లి రోదించిన తీరు అక్కడి వారిని కలచివేసింది. ఓ బిట్టు రా బిట్టు అంటూ తల్లడిల్లిన తల్లి. నానమ్మ కర్మకాండకు గోదావరికి వచ్చిన సల్లం హరర్షవర్ధన్ (20) గోదావరిలో స్నానం కోసం మునిగి గల్లంతయ్యాడు. మందమర్రి మండలం ఊరి రామకృష్ణాపూర్‌కు చెందిన సల్లం నారాయణ సింగరేణి ఉద్యోగి, కాసిపేట గనిలో విధులు నిర్వహిస్తున్నాడు. తొమ్మిది రోజుల క్రితం తన తల్లి పోసమ్మ మృతి చెందగా ఆదివారం



కర్మకార్యక్రమాల కోసం భార్య స్వరూప, కూతురు పావని, కొడుకు హర్షవర్ధన్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముల్కల్ల గోదావరికి వచ్చార. నారాయణ తన తల్లి కర్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో కొడుకు హర్షవర్ధన్ స్నానం కోసం గోదావరిలో దిగగా లోతు ఎక్కువ ఉండ డంతో అరుస్తూ నీటిలో మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు తేరుకునేలోపే మునిగిపోయాడు. కళ్ల ముందే కొడుకు మునిగి పోతుండడంతో తట్టుకోలేక తల్లి హృదయం తల్లడిల్లింది. గంగమ్మ తల్లికి మొక్కులు మొక్కుతూ రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలచివేసినంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో రాజలింగం, ఎస్సై ఉదయ్ కిరణ్, ఎంపిపి మందపల్ల స్వర్ణలత, సర్పంచ్ మంచాల శ్రీనివాస్‌లు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా రాత్రి 7 గంటల సమయంలో హర్షవర్ధన్ మృతదేహం లభించింది. హర్షవర్ధన్ సిసిసి సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమా మూడవ సంవత్సరం చదువుచున్నాడు.

**- హెచ్చరిక బోర్డ్ లేకపోవడమే కారణమా...**

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉండటం, ఘాట్ వరకు రోడ్డు సౌకర్యం ఉండడం, దగ్గరలోనే నీళ్ల ఉండడంతో ముల్కల్ల పుష్కర ఘాట్‌కు నిత్యం వందల మంది పుణ్య స్నానాలు, కర్మ కార్యక్రమాల కోసం వస్తుంటారు. గోదావరిలో లోతు ఎక్కువ ఉండటంతో కనీసం అక్కడం హెచ్చరిక బోర్డ్ కూడా లేకపోవడంతోనే హర్షవర్ధన్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. లోకు ఎక్కువ ఉందని



తెలియకపోవడంతో నా కొడుకు నీటిలో మునిగి చనిపోయాడని హర్షవర్ధన్ తల్లి ఆరోపిస్తుంది.

## ట్రాక్టర్ బోల్తాపడి తమ్ముడు మృతి

**అన్న పరిస్థితి విషమం**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



భీమని మండలం, మల్లిడి గ్రామంలో అప్పటిదాకా ఇద్దరూ కలిసే ఉన్నారు. కలిసే పనులను చేశాఉ. విధి వక్రీకరించి ఒకే ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అన్నయ్య తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన మల్లిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలపిన వివరాల ప్రకారం మల్లిడి గ్రామ శివారులో ఉన్న మణికంఠ రైస్ మిల్లుకు వడ్లను పట్టించేందుకు ఇద్దరు అన్నదమ్ముడు ట్రాక్టర్‌పై బయలుదేరారు. సరిగ్గా రైస్ మిల్లు సమీపానికి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలోతమ్ముడు గుర్రాల గిరి (28) ట్రాక్టర్ ట్రాలీ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజకుమార్‌కు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసపత్రికి 108 ద్వారా తరలించినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వద్దకు చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై సురేష్ వర్మ తెలిపారు. కాగా సంఘటన స్థలంలో మృతుని తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

**- మల్లిడి గ్రామంలో విషాదఛాయలు...**

గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే యువకుడు గుర్రాల గిరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడు పోలీసు కావాలనే పట్టుదలతో ఈమధ్యనే కానిస్టేబుల్ ఈవెంట్స్‌కి ప్రిపేర్ కావడం, సెలక్షన్ జరగకముందే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదకరఘటన చోటు చేసుకోవడం పట్ల పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. గుర్రాల రాజకుమార్‌కు వివాహం జరిగి మూడు సంవత్సరాలు అవుతుందని, అతనికి భార్య కవిత ఉన్నట్లు తెలిపారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని మర్చిపోవద్దు

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**
**-- ఎమ్మెల్యే రసమయితో కలిసి నుస్తులాపూర్ పంచాయతీ కార్యాలయం ప్రారంభం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. నుస్తులాపూర్ లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని స్దానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రావుల రమేష్‌ను ఆయన కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని విస్మరించోద్దని కోరారు. లోక్ సభ ఎన్నికల్లో తనపై గెలిచిన బండి సంజయ్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని తెలిపారు. రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. కాళేశ్వరం నీళ్ళతో రాష్ట్రమంతా సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కు దక్కింద న్నారు. ఇతర పార్టీల నాయకులు ఎవరైనా తెలంగాణ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే కారు కిరాయి పెట్టి ఎంత అభివృద్ధి జరిగిందో తెలియజేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ విరిగా నిధులు మంజూరు చేశారన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# మంచిర్యాల వార్త

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నస్పూర్, ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నస్పూర్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొండ్ర లింగయ్యను మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు ఆదివారం తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నస్పూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, ఉపాధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి, కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కోడూరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నిధులున్న అభివృద్ధి నోచుకోని నస్పూర్ మున్సిపాలిటీ

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణి నిధులు పుష్కలంగా ఉన్న నస్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని బిజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు ఆరోపించారు. గడపగడపకి బిజేపీ ప్రచారంఒల భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలోని 15 వార్డు సంగమల్లయ్యపల్లేలో ఆదివారం నాడు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఒక అసమర్థ, చేతకాని ఎమ్మెల్యే ఉండటం వ్లే మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. సింగరేణి నిధులు ఇక్కడ ఖర్చు పెట్టకుండా సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలకు తరలించిన ఎమ్మెల్యే మాత్రం అడ్డుకోవడం లేదని అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన సమస్యలే నెలకొన్నాయని, డ్రైనేజ్, త్రాగునీరు, పట్టాలు వంటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కానం కావాలంటే బిజేపి ప్రభుత్వం వస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయని అనానన్రఉ. ఈ కార్యక్రమంలో ఈర్ల సదానందం, తమ్మనవేని సతీష్, బుద్దే రాజన్న, కొండ వెంకటేష్, సమ్రాజ్ రమేష్, కరే చక్రి, కోంతం మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పొలం మల్లేష్ యాదవ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఏడాదిన్నర క్రితం మరణించిన దుర్సేడి అంజయ్య కుటుంబానికి రామకృష్ణ కాలనీకి చెందిన మిత్ర రియల్ ఎస్టేట్ ఎండి. పొలం మల్లేష్ యాదవ్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్





మాట్లాడుతూ... గ్రామానికి చెందిన దుర్సేటి అంజయ్య మరణించడంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉందని మానవత దృక్పంథంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఉద్దేశ్యంతో మిత్ర రియల్ ఎస్టేట్ తరపున 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మిత్ర రియల్ ఎస్టేట్, ఎండి పొలం మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్యతో పాటు వేల్పుల గోపి యాదవ్, మావురపు శ్రీనివాస్, ఆవుల రమేష్, మిత్ర రియల్ స్టేట్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అర్జున్ ముండాతో కలిసి నాగోబా జాతర సందర్శించిన బండి సంజయ్

- ఘన స్వాగతం పలికిన గిరిజనులు
- దర్బార్‌కు హాజరైన నేతలు

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:*
ఆదివారం రోజు జోడేఘాట్‌లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నల పరంపర కొనసాగింది. ఆయన ప్రతి మాటలోను బీఆర్ఎస్ పార్టీని నిలదేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయన ప్రశ్నించిన విధానం బిజేపి కార్యకర్తల్లో ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని నింపాయి. భవిష్యత్తులో బిజేపి





ప్రభుత్వం రాబోతుందనే సంకేతాలు ఆయన సందించిన ప్రశ్నల్లో, మాటాల్లో ప్రతిధ్వనించాయి. ఒక్క పక్క ఆదివాసిలకు భరోసాను కల్పిస్తునే బీఆర్ఎస్ పార్టీ పనితీరును తీవ్రంగా విమర్శించారు....

## కేసిఆర్.....ఇదే మీకు ఆఖరి అవకాశం.....

-బడ్జెట్‌లో ఇచ్చిన హామీలన్నింటికి నిధులు కేటాయించండి.....

-అసెంబ్లీ నాగొబా జాతరను విస్మరించిన కేసిఆర్ ప్రభుత్వం....

-అతిపెద్ద నాగోబా జాతరను విస్మరించిన కేసిఆర్ ప్రభుత్వం...

-గిరిజనులంటేనే కేసిఆర్‌కు చులకనభావం...

-ఆదివాసి బిడ్డ రాష్ట్రపతి కాకుండా ఓడించేందుకు కుట్ర చేశారు.....

-పోడుభూములకు పట్టాలిస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి....

-ముస్లిం రిజేర్వేషన్లతో ముడిపెట్టి గిరిజనులకు 12శాతం రిజేర్వేషన్లు అమలు కాకుండా కుట్ర...

-తండాలకు నిధులివ్వకుండా ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి అడ్డుకుంటున్నాడు....

-బిజేపీ అధికారంలోకి వస్తే దేశం గర్వపడేలా నాగోబా జాతరను ఘనంగా నిర్వహిస్తాం...

-అర్హులందరికి ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందిస్తాం...

-నిలువనీడలేని వాళ్లందరికి ఇండ్లు నిర్మిస్తాం...రైతులకు పంట నష్టపరిహారం అందిస్తాం....

-బిజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు....

కేసిఆర్... ఇదే మీకు ఆఖరి ఈవకాశం.మళ్లీ మీరు అధికారంలోకి వచ్చేది లేదు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, దళితబంధు సహా ఓన్నో హామీలిచ్చారు. ఈ బడ్జెట్‌లోనైనా వాటికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి మాట నిలబెట్టుకొండి అని బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచించారు. అట్టాగే రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు? డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారు? దళితులకు ఎంతమందికి మూడెకరాలిచ్చారు? వంటి అంశాలన్నింటిని అసెంబ్లి వేదికగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు పవిత్రంగా జరుపుకునే అతిపెద్ద నాగోబా జాతరలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, ప్రత్యేక నిధులు కేటాయించకుండా గిరిజనుల జాతరను విస్మరించారని మండిపడ్డారు. గిరిజనులంటేనే కేసిఆర్‌కు చులకన అని, ఆదివాసి బిడ్డ రాష్ట్రపతి కాకుండా ఓడించేందుకు కుట్ర చేవారని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ ముస్లీం రిజర్వెషన్లతో ముడిపెట్టి 12శాతం రిజర్వెషన్లకు అమలు కాకుండా కుట్ర చేశారన్నారు. తండాలో నిధులు ఇవ్వకుండా ఆదివాసిప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బిజేపి అధికారంలోకి వస్తే దేశం గర్వపడేలా నాగోబా జాతరను ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. నిలువనీడలేని వాళ్లందరికి ఇండ్లు నిర్మిస్తాం...రైతులకు పంట నష్టపరిహారం అందిస్తామని చెప్పారు.

-కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండాతో కలిసి ఈ రోజు ఉదయం నాగోబా జాతరకు విచ్చేసిన బండి సంజయ్ నాగోబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ వందనంతో అర్జున్ ముండా, బండి సంజయ్‌లకు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మెస్రం వంశం పక్షాన బండి సంజయ్‌కు, అర్జున్ ముండాకు ఆదివాసిలు స్వాగతం పలికారు. బండి సంజయ్ రాకతో నాగోబా జాతరకు పెద్ద ఎత్తున బిజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. అనంతరం కేస్లాపూర్ నాగోబా జాతర "దర్బార్" కు హాజరై ఆదివాసీలను ఉద్దేశించి ప్రసంగించారు.

## బహిరంగ సభలోని మఖ్యాంశాలు.....

## -అందరికి నాగోబా జాతర శుభాకాంక్షలు.

నాగోబాను సందర్శించి ఆశ్వీరాదం తీసుకోవడానికి మేం ఇక్కడికి వచ్చాం.

-దేశంలోనే అతిపెద్ద 2వ జాతర నాగోబా. ఇక్కడికి వచ్చి నాగోబాను సందర్శించుకోవడం పూర్వ జనన్మసుక్రుతం.

-ప్రతి ఒక్కరిలో దేవాన్ని తలిచి కొలిచి పూజించే ధర్మమే హిందూ ధర్మం, సర్వేజన సుఖినోభవంతు అనే మన హిందూ ధర్మంలో పుట్టడం మన అదృష్టం.

-ఇంత పెద్ద నాగోబా జాతరకు 5 రాష్ట్రాల నుండి జనం వస్తున్నారు. ఆదివాసీలకు అత్యంత పవిత్రమైన పండుగకు ఎలాంటి ఏర్పాట్లు, సౌకర్యాలు లేకపోడం బాధాకరం.

-కనీసం ఈ జాతరకు సీఎం కేసిఆర్ ఎన్నడూ రాడు.'జల్ జమీన్ జంగల్' నినాదామిచ్చి కొమురం భీం వారసులు నిర్వహించుకునే గొప్ప పండుగకు సౌకర్యాలు కల్పించడం లేదు.

-తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిన నిజాం వారసుడు పరాయి దేశంలో చనిపోతే హైదరాబాద్‌కు తీసుకొచ్చి అత్యున్నత అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న కేసిఆర్ ఆదివాసీలను ఎందుకు పట్టించుకోవడం లేదు?

-జోడేఘాట్‌కు రూ.100 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన కేసిఆర్..నాగోబా ఆలయ అభివృద్దిని పూర్తిగా విస్మరించారు. మెస్రం వంబుయులే తలా రూ.5 వేల, 10వుల చొప్పున విరాళాలు సేకరించి ఆలయాన్ని నిరిన్మంచుకున్నారంటే కేసిఆర్‌కు ఆదివాసిలంటే ఎంత చులకనో అర్థమవుతుంది.

-ఈ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు. ఆసుపత్రులు లేవు, కాళేశ్వరం పేరుతో మాత్రం దోచుకుతిన్నాడు.

-ఇక్కడ పోడు భూముల సమస్య తీవ్రంగా ఉంది. కుర్చీ వేసుకుని పట్టాలిస్తానని కేసీఆర్ పత్తా లేడు. అటవీ అధికారులకు, గిరిజనులకు మధ్య కొట్లాట పెడుతున్నాడు. పంట చేతికొచ్చే సమయానికి ఫారెస్ట్ అధికారులను ఉసిలిగొల్పి లాఠీఛార్జ్ చేసి కేసులు పెట్టి జైలుకు పంపిన దురాన్మర్గుడు కేసిఆర్.

-తండాలను గ్రామ పంచాయతీలను చేసిన కేసిఆర్ ఇప్పటీకి అదనంగా పైసా ఇచ్చిన దాఖలాల్లేవు. పైగా పంచాయతీల్లో కేంద్రం నేరుగా నిధులు పంపితే... సర్పంచులకు తెలియకుండా ఆ నిధులను తస్కరించిన దొంగ కేసిఆర్. దండుపాళ్యం ముఠా నాయకుడు కేసిఆర్.

-అందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని ఒక్కరికి ఇయ్యలే. ఇచ్చిన హామీ నెరవేర్చని



కేసిఆర్..ప్రశ్నించే వాళ్లను ఏవిధంగా ఇబ్బంది పెట్టాలి? కేసులు పెట్టాలి? పోరాడుతున్న బిజేపి నేతలను ఎల్లా బదనాం చేయాలి? వాళ్ల పిల్లను ఏవిధంగా ఇబ్బంది పెట్టాలన్నదే కేసిఆర్ యోచన తప్ప ప్రజల గురుంఇచ పట్టించుకోరు.

-ప్రధాని నరేంద్రమోది లక్షలాది ఇండ్లకు నిధులిస్తే... గిరిజనులకు ఎందుకు ఇండ్లను నిర్మించి ఇవ్వడం లేదు?

-గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసిఆర్ ముస్లిం రిజర్వేషన్లకు ముడిపెట్టి అమలు కాకుండా కుట్ర చేసిండు.

-కేసిఆర్‌కు ఇదే ఆఖరు అసెంబ్లీ సమావేశాలు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదు...సచ్చేది లేదు...ఇప్పటికైనా కేసిఆర్ ఇచ్చిన హామీలు అమలుకు అసెంబ్లీ బడ్జలో నిధులు కేటాయించాలి.

అసెంబ్లీ వేదికగా ఎంతమంది డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించావు? ఎంతమందికి ఉద్యోగాలిచ్చావ్? ఎంతమందికి దళిత బంధు,దళితులకు మూడెకరాలిచ్చావ్? కరెంట్ , బస్ చార్జీలు ఎందుకు పెంచినవ్? ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదో అసెంబ్లీ వేదికగా కేసిఆర్ సమాధానం చెప్పాలి.

-నరేంద్రమోది కేబినెట్‌లో 8మంది ఎస్టీలకు చోటు కల్పించారు. పేదల పెన్నిధి మోదీ. ఆదివాసీ ముద్దుబిడ్డ ద్రౌపది ముర్మను రాష్ట్రపతి చేసిన ఘనత మోదీ ప్రుత్వనిదే. కేసిఆర్ మాత్రం ఆదివాసీ అభ్యర్థిని ఒడగట్టేందుకు అన్ని కుట్రలు చేశారు.

-కేసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను, జాతులను మోసం చేవారు. ప్రజలకు అర్థం కావడంతో దివాళా తీసిన కంపెనీ మాదిరిగా టీఆర్ఎస్ పేరున ఎత్తేసి బీఆర్ఎస్ పేరుతో కొత్త దుకాణం తెరిచారు.

-తెలంగాణ నినాదాన్ని వాడుకుని 'జ తెలంగాణ' అని ఊతెత్తని ద్రోహి కేసిఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. ఒక్కసారి బిజేపికి అవకాశమివ్వండి. అధికారంలోకి వచ్చాక నాగోబా జాతరను దేశ ప్రజలు గర్వించేలా, గిరిజన జాతి అబ్బురపడేలా ఘనంగా నిర్వహించి తీరుతాం.

- వచ్చే ఏడాది బిజేపీ ప్రబుత్వం ఆధ్వర్యంలోనే నాగోబా జాతరను అఇకారికంగా జరపడంతో పాటు ఆదివాసీలు గర్వపడేలా భక్తియుత ధార్మిక వాతవరణంలో ఘనంగా నిర్వహిస్తాం.. బిజేపీ అధికారంలోకి వచ్చాక పేదలందరికి ఉచితంగా నాణ్యమైనా విద్య, వైద్యంతోపాటు నిలువనీడలేని వాళ్లందరికి ఇండ్లను నిర్మిస్తాం. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం. గిరిజన జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం బిజేపీని గెలిపించండి అని తన ప్రసంగంలో చెప్పకనే చెప్పాడు.

# ఆదిలాబాద్ వార్త

# టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం, వ్యక్తి దుర్మరణం

## మిడ్‌మానేర్ కాంట్రాక్టర్, టిప్పర్ డ్రైవర్‌లే కారణం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన తోట సమ్మయ్య (52) అనే రైతును టిప్పర్ రూపంలో శనివారం రోజున మృత్యువు కబళించింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం మిడ్‌మానేర్ కాలువలో పూడిక తీత పనుల్లో భాగంగా కొనసాగుతున్న పనుల నేపథ్యంలో టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్త వలన వ్యవసాయ పనుల నిమిత్తం కట్టపై నుండి వెళుతున్న రైతు సమ్మయ్యను టిప్పర్ వేగంగా ఢీకొట్టడం వలన అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలిపారు. మిడ్‌మానేర్ కాలువ పూడిక తీత మట్టిని కట్టపైన రెండు వైపుల పోయడం వలన ప్రమాదం నుండి తప్పించుకోలేని పరిస్థితుల్లో రైతు మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు సంతానం ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాస సధాకర్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిడ్‌మానేర్ కాలువ పనుల కాంట్రాక్టర్, టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో మరణించిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, మున్నూరుకాపు సంఘ మండల అధ్యక్షుడు కంది శంకర్, నాయకులు పెద్దపల్లి అరుణ్‌కుమార్, చాడ శ్రీధర్‌రెడ్డిలు కోరుతున్నారు. ఆదివారం రోజున అశ్రునయనాల నడుమ అంత్యక్రియలో స్వగ్రామం రేకొండలో జరిగాయి. మిడ్‌మానేర్ పనులు నిబంధనల మేరకు జరగడం లేదని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆరోపిస్తున్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ పాలక వర్గం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఆదివారం రోజున కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు చిగురుమామిడి మండలం నుండి నూతనంగా ఎన్నిక కాబడిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కైలాసంలు తెలిపారు. వీరు మాట్లాడుతూ మండలం నుండి తమకు మార్కెట్ కమిటీలో చోటు కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి పాల్గొన్నారు. ఒకే మండలం నుండి నూతన కమిటీలో ఇద్దరికి చోటు కల్పించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితులకు అండగా ఉంటాం

*నర్సింహులపేట, జనవరి 22, ప్రభాతవార్త*
ఆపదలో ఉన్న స్నేహితులకు అండగా ఉంటామని మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో 2005..2006 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం గ్రామశివారు బస్తారం తండాకు చెందిన చిన్ననాటి స్నేహితుడు రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేలు స్నేహితుడైన మృతుని బార్య గుగులోతు వీరమ్మ, పిల్లలు చరణ్,తరుణ్‌లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి కరుణాకర్‌రెడ్డి, దోమల యాదగిరి, నిమ్మల నరేష్, ఆనంద్, కిరణ్, సంగ అశోక్, శంకర్ పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో మలుపు తిరిగిన చెల్లింపులు



**మొదటి పేజీ తరువాయి...**

ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు దళారులకు ఇచ్చిన డబ్బుల విషయంపై రోజుకో మలుపు తిరుగుతుంది. నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన దళారులకు తిరిగి వాపస్ చెల్లించడానికి ధైర్యం రావడం లేదు. దాదాపుగా ఐదు నెలల క్రితం అక్టోబర్ 25వ తేదీన బాధితులందరికీ ఎవరి డబ్బులు వారికి చెల్లించాలని అఖిల పక్షం కమిటీ సభ్యులు తెలిపారు. ఆ తరువాత దళారులతో సమావేశాలు నిర్వహించడం, డబ్బులు వసూలు విషయంలో అనేక పర్యాయాలు చర్చలు జరిగాయి. చర్చలు జరపడం, కాలయాపన చేయడంలో ఒక రకంగా సబ్ కాంట్రాక్టర్లు పైచేయిగా నిలుస్తున్నారని చెప్పవచ్చు. చర్చలతో కాలయాపన తప్ప నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదని కొందరు అఖిల పక్షం నుంచి వైదొలిగారు కూడా. అయితే ఈ వైదొలిగిన వారిలో ముందుగానే సిపిఐ పార్టీ అభ్యర్థి ప్రకటించారు. ఆ రోజులలో ఆ సిపిఐ సభ్యుడు ప్రకటించిన విధంగానే కాలయాపన చేశారు. చివరికి అఖిల పక్షం ఇటీవల బాధితులకు 45శాతం డబ్బులు వాపస్ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు, ఆ నిర్ణయాన్ని తాను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించనని ఖచ్చితంగా ఆ అఖిల పక్షం బాధ్యులకు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుమ్మడి కుమారస్వామి బయటి ప్రపంచానికి తెలిపారు. ఇంతకు ముందు జరిగిన సమావేశంలో బాధితులకు 60శాతం చెల్లించాలని నిర్ణయం తీసుకున్న ఇదే కమిటీ సభ్యులు మరో నెల రోజులు కాలయాపన చేసి 60శాతం నుంచి 43 శాతం తగ్గించడం పూర్తిగా అన్యాయమని గుమ్మడి కుమారస్వామి అఖిల పక్షం నుంచి వైదొలిగారు. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ కమిటీ సభ్యులుగా కొనసాగి వైదొలిగినామని చెప్పుకుంటున్న సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సభ్యులు బాధితులకు కేవలం 45శాతం మాత్రమే డబ్బులు వాపస్ చేయడం అన్యాయం అని మాత్రం వారు ప్రకటించని విషయం గమనించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి బాధితులకు కేవలం 45శాతం మాత్రమే చెల్లించడం అన్యాయమని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) జిఎం కమిటీ కార్యదర్శి కె.విశ్వనాథ్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి దాముక లచ్చన్న తదితరులు వేర్వేరు ప్రకటనలలో ఖండించారు. అయితే ఈ పరిణామాల నేపథ్యంలో బాధితులకు 60శాతం చెల్లించాలని తాజాగా నిర్ణయించినట్లు తెలుస్తుంది. బాధితుల నుంచి అక్రమంగా వసూలు చేసిన 76 మంది దళారుల నుంచి కూడా నయా పైసాతో సహా వసూలు చేసి వారి వివరాలు బహిరంగ పరిస్తే ఇంకా కొంత వరకు సమాజానికి కనువిప్పు జరిగే అవకాశం ఉంటుందని ఇక్కడి రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు.

# కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**వీణవంక, ప్రభాత వార్త:** ఈనెల 31న జమ్మికుంటలో మంత్రి కేటిఆర్ హాజరయ్యే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలో మంత్రి కేటిఆర్ రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు, ప్రారంభోత్స వాలు, శంఖుస్థాపనలు ఉంటాయని, అనంతరం జమ్మికుంటలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అలాగే నర్సింగాపూర్ గ్రామం నుండి వీణవంక పోలీస్ స్టేషన్ వరకు ఫోర్ లైన్ రహదారి నిర్మాణం, బ్రిడ్జీ నిర్మాణాలకు రూ. 29.80 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. గతంలో పనిచేసిన నాయకులు మండల అభివృద్ధి మరిచారని, నేను మండల కేంద్రాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వలె అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తొందరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలను కూడా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక సర్పంచ్ నీల కుమార స్వామి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, సింగిల్‌విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిపి రేణుక, జడ్‌పిటిసి సభ్యురాలు వనమాల, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, పోతుల నర్సయ్య, పింగిలి కోమల్ రెడ్డి, బండారి ముత్తయ్య, బండ కిషన్ రెడ్డి, పంజాల సతీష్, పోదుల రమేష్, వడ్డేపల్లి భూమయ్య, అడిగొప్పుల సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

**- ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ప్రైమరీ పాఠశాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ షైన్ ఆసుపత్రి వారి సహకారంతో మల్టీ స్పెషాలిటీ ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య సేవల కోసం తరలివచ్చారు. ఈ మెగా క్యాంప్‌కు మొత్తం మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. ఇందులో 294 మందికి రోగ నిర్ధారణ పరీక్షలు, 48 మందికి టెండల్ పరీక్షలు, 127 మందికి ఈసిజి పరీక్షలు, 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 136 మందికి 2డి ఎకో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సన్ షైన్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీకాంత్, రాంమోహన్, డాక్టర్ రాజేందర్, మైథిలి, డాక్టర్ కిరణ్,



డాక్టర్ గ్రీష్మ, హెల్త్ క్యాంప్ ఆర్గనైజింగ్ టీం డాక్టర్ అశోక్ కుమార్, లైసెట్టి బిక్షపతి, చొప్పరి వంశీ, అజీజ్, మోబిన్, ఉప్పు రాజు, పెంచాల శ్రీధర్, పైడా రవి, చంద్రశేఖర్, స్వామి, రమాదేవి, ఫహీముద్దీన్, చంద్రమౌళి, కొయ్యడ సతీష్ గౌడ్, వెన్నం రవీందర్, కాశిపాక వాసు, పిటి షఫీ, ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# శంకర్‌గౌడ్ హత్యపై అడిషనల్ ఎస్పీ విచారణ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గొల్లపలి శంకర్‌గౌడ్ అనే వ్యక్తిని ఇదే గ్రామానికి చెందిన యువకుడు శనివారం రాత్రి అతి దారుణంగా కత్తితో దాడిచేసి హత్య చ ఏయగా ఈ సంఘటనపై రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి ఆదివారం గ్రామంలో విచారణ చేపట్టారు. హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పోలీసు అధికారులు సందర్శించి హత్య జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకర్‌గౌడ్ ఇంటికి వెళ్లి హత్య జరిగిన విషయాన్ని, పాత కక్షల వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. శంకర్‌గౌడ్ మృతదేహానికి ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి సాయంత్రం పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఎలాంటి సంఘటన చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## కొండగట్టు అంజన్న సేవలో

# హైకోర్టు న్యాయమూర్తి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల కోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఆలయ ఈవో వెంకటేష్, తహశీల్దార్ సుజాత, మల్యాల సిఐ రమణ మూర్తి, ఎస్ఐ చిరంజీవి, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్ర ప్రసాద్, రఘు, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, మారుతి, ఆలయ సూపరిండెంట్ సునీల్, ఆలయ ఇన్స్పెక్టర్ జెమిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# బ్రహ్మోత్సవాలను నిర్వహించాలి



**- రాష్ట్ర బీసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గుంగుల కమలాకర్**

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :** శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర పిలుపునిచ్చారు. ఆదివారం బ్రహ్మోత్స వాల పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఉడుతల వెంకన్న, ఆయల చైర్మన్ చకిలం గంగాధర్, చకిలం శ్రీనివాస్, ఉత్సవ కమిటి సభ్యులు గంప రమేష్, కార్పోరేటర్ రాజేందర్‌రావు, నందెల్లి మహిపాల్, నేతి రవివర్మ, సర్పంచ్ ఉపుపల శ్రీధర్ తదిరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను

# తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ గరీమా ఆగర్వాల్ తనిఖీ చేశారు. టిఎస్‌పిఎస్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష కేంద్రాలను ఆమె సందర్శించారు. కరీంనగర్, తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కళాశాలలోని ఏర్పాట్లు, పరీక్షను నిర్వాహణను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ అర్డీవో హరిసింగ్, తిమ్మాపూర్ తహశీల్దార్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

